17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం | 10 జనవరి 2024 | పేజీలు 12

# సీఎం జగన్ కలిసిన ఎమ్మెల్యే దంపతులు



గార్లదిన్నె మేజర్ న్యూస్ : ఇదేనా ఆయన ఆగ్రహం... పచ్చ పిచ్చి మీడియాకు, నిన్నటి నుంచి అవాకులు చవాకులు పేలిన వారికి ఇదే మా సమాధానం. ఇంతకంటే ఎక్కువ చెప్పాల్సిన అవసరం లేదు. ఎన్ని కుయుక్తులు పన్నినా జగనన్నకు మమ్మల్ని దూరం చేయలేరు అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు . మంగళవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మరియు ఆలూరు సాంబశివారెడ్డి. అనంతరం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి...చంద్రబాబుతో సహా ఎల్లో మీడియా పీడ వదిలితే కానీ రాష్ట్రం బాగుపడదు.నేను చెప్పింది ఒకటి ఎల్లో మీడియా రాసింది మరొకటి జగనన్న స్ఫూర్తితో మేము పని చేస్తున్నాం అంటే, జగనన్నకు వ్యతిరేకంగా మాట్లాడామని రాశారు.నా లైవ్ వీడియోను తప్పుగా ఆపాదించి రోజంతా ఓనెగిటివ్ ప్రచారం చేశారు. మాకు జగనన్న, నియోజకవర్గ ప్రజలు తప్ప మరే ఇతర విషయాలు అవసరం లేదు. జగనన్న ఎమ్మెల్యేగా ఈ అవకాశం ఇవ్వడం నా పూర్వజన్మ సుకృతం, ప్రజలకు మేలు చేసే అవకాశం కల్పించారు.జగనన్న మమ్మల్ని సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకున్నారు. మంగళవారం తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.

# అ.. అ.. అధికారి ఆ సామీ!!

కాసులు నా కాపరి... అక్రమాస్తులు నా ఊపిరి... అన్నట్లు ఆకలికి అన్నం పెట్టి ఊరికి ఉపకారం చేశానంటున్నాడు అ... అ... అధికారి ఆసామిగా మారి. ఉద్యోగ ప్రస్థానం చిరుద్యోగి. ఆయన తండ్రిదే అది... గుట్టలు గుట్టలుగా పనిచేసిన ప్రతి చోటల్లా బినామీ పేర్లతో ఆస్తులు పోగుచేసి నేటికీ కాంత, కనకం మోజులో ఉన్నతంగా ఉన్నత అధికారిగా ఎదిగిన విధి నిర్వహణ నేటికి కింది స్థాయి ఓ సిబ్బంది ఆ"ధారంగా వేళకానీ వేళలో రెండు గంటలు మాత్రమే విధులు నిర్వహిస్తూ రోజుకో కారుతో షికార్లు కొడుతూ అక్రమ వసూళ్లకు వారిధిగా నెల్లూరు డ్రైవర్ ను ( నమ్మకస్తుడు ) అనంతలో ఒక అద్దె గది ఇచ్చి అన్ని చూసుకుంటూ అక్రమ సొమ్ము ఎలా ఖర్చు పెట్టాలో తెలియక కావాలనుకున్నప్పుడల్లా మందు, మగువలతో జల్సాలు చేస్తున్నాడట...

అనంతపురం, మేజర్ న్యూస్

మిగతా 04 ››





- గుట్టలు గుట్టలుగా పలుచోట్ల బినామీ పేర్లతో అక్రమాస్తులు
- లెక్కకు మించిన ఆస్తులతో ఏసీబీకి దొరికిన ఆ కుమార్ కు ఈ కుమార్ శిష్యుడే...
- ఎన్నికల సమయంలో సొంత ఊరిలో ఉన్నతంగా పాగా
- కిందిస్థాయి ఓ సిబ్బంది ఆ"ధారంగా వేళ కానీ వేళ విధి నిర్వహణ రెండు గంటలే
- రోజుకో కారుతో అక్రమ వసూళ్లకు వారిధిగా నెల్లూరు డ్రైవర్
- కా..వాలనుకున్నప్పుడల్లా మందు మగువతో జల్సాలట?
- తప్పుడు పనులతో అడ్డంగా దొరికి తిరుపతిలో దేహశుద్ధి
- ఎవరైనా ఇన్ని ఆస్తులు ఎలా అని ప్రశ్నిస్తే మా నాన్న ఉద్యోగి అంటూ భూఖాయింపు..
- ఉన్నత నిఘా సంస్థల అధికారులు ఈయన ముందు డుడు బసవన్నలటా?
- ఈయన అక్రమాస్తులు టచ్ చేస్తే ప్రభుత్వం ఓ సంక్షేమ పథకాన్ని అమలు చేయొచ్చటా?
- ఇది ఇంతింతై వటుడంతై ఎదిగిన ఓ ఉద్యోగి ప్రస్థానం

అనంతనగరంలోని 39 వ డివిజన్, 57వ సచివాలయంకు అనుకొని భవన నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ బహుళ భవంతిని టచ్ చేసిన పర్యవస్థానమే ఆ అధికారి అక్రమాస్తులు వెలుగులోకి ఇలా

కథనం-1

# టిడిపితోనే మైనారిటీలకు రక్షణ



రాయదుర్గం టౌన్ న్యూస్ :

తెలుగుదేశం పార్టీ మాత్రమే మైనారిటీల ప్రయోజనాలను కాపాడుతుందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ముస్లిమ్ మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడానికి ఏర్పాటు చేసిన మైనార్టీ ఆత్మీయ సదస్సులో మంగళవారం ఆయన ప్రసంగించారు తొలుత పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శాసన మండలి మాజీ చైర్మన్ ఎం.ఎ. షరీఫ్ నియోజకవర్గ పార్టీ మైనార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి అజీజియా షాది మహాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడే సదస్సు నిర్వహించారు. టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు నుంచి నారా చంద్రబాబు నాయుడు దాకా ముస్లిమ్ మైనార్టీలకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. మైనార్టీ కార్పొరేషనుకు నిధులు, సబ్సిడీ రుణాలను వైసీపీ ప్రభుత్వం ఆపేసిందన్నారు. జగన్ పాలనలో మసీదులకు మరమ్మత్తులు, మౌలిక వసతులు కూడా కల్పించడం లేదన్నారు. కొత్తగా షాది మహాళ్లను కూడా నిర్మించడం లేదన్నారు. మైనార్టీలను జగన్మోహన్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నాడని కాలవ ఆరోపించారు. నిరుపేద మైనార్టీలను ఆదుకోవడానికి చంద్రబాబు రంజాన్ తోఫా ప్రారంభిస్తే, జగన్ ఆ పథకాన్ని రద్దు చేశాడని ఆయన మండిపడ్డారు. జగన్ తన పాదయాత్రలో దుల్హన్ పథకం ద్వారా మహిళలకు ఇస్తున్న నగదును రెట్టింపు చేస్తానని చెప్పి, తీరా గెలిచాక ఆ పథకాన్ని నిబంధనల పేరిట నీరుగార్చడం దుర్మార్గమన్నారు. ఆర్థికంగా వెనుకబడిన మైనార్టీలకు తెలుగుదేశం సంక్షేమ పథకాలు అందిస్తే, జగన్మోహన్ రెడ్డి

మిగతా 3లో

# ప్రసవాలు నిల్!



- ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి దిక్కు
- పట్టించుకోని ఉన్నతాధికారి
- భారమంతా జిజిహెచ్ పైనే
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

**ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో 22 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు ఉండగా కేవలం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి దిక్కుగా మారింది. కనీస వైద్య సేవలను కూడా చేయకుండా భారం అంతా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మీదే వేస్తున్నారు. ఆయా ఆసుపత్రుల పరిధిలో రిస్క్ తీసుకునే పరిస్థితి లేకుండా కేవలం హైరిస్క్ అని చెప్పి జిల్లా కేంద్రానికి తరిమేస్తున్న వైనం ఏళ్ల తరబడి కొనసాగుతోంది.**

రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి ప్రథమ పీఠ వేస్తున్నామని వైద్యానికి పెద్ద సంఖ్యలో నిధులను కేటాయించి ఆసుపత్రులలో అనేక సౌకర్యాలను కల్పిస్తున్న వైద్యులు మాత్రం ప్రసవాలు చేయకుండా తప్పించుకుంటున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం ఉన్నతాధికారుల నిద్రావస్థ నేపథ్యంలో

మిగతా 3లో

# అసైన్డ్ భూముల ప్రక్రియను వేగవంతం చేయండి..



జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అసైన్డ్ భూముల వెరిఫికేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఆర్ఓ కొండయ్య అసైన్డ్ భూముల ప్రక్రియలలో చేపట్టవలసిన ముఖ్య విధులను గురించి కులాకుశంగా వివరించారు. వివిధ మండలాల తాసిల్దార్లు అడిగిన

మిగతా 02 ››




## అసైన్డ్ భూముల ప్రక్రియను వేగవంతం చేయండి..

మొదటి పేజీ తరువాయి

ప్రశ్నలకు సమాధా నాలు మరియు సందేహాలను డిఆర్ఓ నివృత్తి చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పెనుగొండ నుంచి సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, కదిరి ఆర్డీవో వంశీ, ధర్మవరం ఆర్డీవో రమేష్ రెడ్డి, ఆయా మండలాల తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ చట్ట ప్రకారం నిర్దేశించిన విధంగా నిజమైన లబ్ధిదారులకు భూ యాజమాన్య హక్కులు కల్పించడం ద్వారా పేదలకు ఆయా భూములపై హక్కు దక్కుతుందని, అందువల్ల ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వీలైనంత త్వరగా గుర్తించి వాటి వివరాలను పొందుపరచాలని ఆదేశించారు. వ్యవసాయం కోసం కేటాయించిన భూముల విషయంలో ప్రభుత్వ చట్టాలను ,శాసనాలు మరియు నిబంధనలు పక్కాగా అమలు జరగాలని సూచించారు. అసైన్డ్ భూమికి ఆనుకొని ఉన్న ఏదైనా భూమి ఉంటే వ్యవసాయంలో కాకుండా ఇతర ఉపయోగం కోసం కేటాయించబడిన వివరాలను కచ్చితంగా గుర్తించాల్సి ఉంటుందన్నారు. అసైన్డ్ చేసి 20 ఏళ్లు పూర్తి అయిన భూములన్ని 22 ఏ నుంచి తొలగించాలని, అసైన్డ్ జల వనరుల పోరంబోకు భూములకు యాజమాన్య హక్కులు ఉంటాయని, ఇలాంటి భూమి రికార్డులు లేనిచో వెరిఫికేషన్ చేసి నివేదికలు సమర్పించాలన్నారు. అలాగే అసైన్డ్ రస్తా పోరంబోకు భూములకు హక్కుల వివరాల సేకరణ, అసైన్డ్ దారుని పేరు ఏ రెవెన్యూ రికార్డులలో ఉన్న దానిని పరిగణలోనికి తీసుకోవాల్సిన అంశాలపై దృష్టిని సారించాలన్నారు. పక్కాగా అసైన్డ్ మార్పులలో విఆర్వోలు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వెరిఫికేషన్, క్రాస్ చెకింగ్ ను సరి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ భూ విభాగం తాసిల్దార్ ఆనంద్, డిప్యూటీ తాసిల్దార్ క్రాంతి, ఇ-డియం హరీష్ కుమార్ లు పాల్గొన్నారు.

## టికెట్ కావాలంట.. పార్టీ కార్యాలయం వద్దంట

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశావాదులు చాలామంది ఉన్న ఆ నియోజకవర్గంలో గుంతకల్లు పామిడి గుత్తి పట్టణాలలో టికెట్ ఆశావాదులు మాజీ శాసనసభ్యులు గుంతకల్లు నియోజకవర్గం జితేందర్ గౌడ్, వెంకట శివుడు, హిమబిందు, జీవానంద రెడ్డి. వీరికి ఏమో టికెట్ కావాలంటూ ఒకరిపై ఒకరు ఎవరు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. వీరు మాత్రం కనీసం కార్యకర్తలు కలుసుకోవడానికి పామిడి పట్టణంలో కార్యాలయం ఏర్పాటు చేయాలంటే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ పామిడి పట్టణము దొరల పెత్తనానికి దారి తీసేటట్లు సమావేశాలు ఒక వ్యక్తి సమావేశాలు నిర్వహిస్తే ఎలా ఉంటుంది కనీసం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయలేని వారు టికెట్ పై ఒకరిపై ఒకరు పోటీ పడటం కార్యకర్తల గురి చేస్తున్నారని పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. గుంతకల్లు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉన్న పామిడి పట్టణంలోని పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయకపోతే కార్యకర్తలను. కాపాడే నాయకులు ఎవరని కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధ్యక్షుడు గాని జిల్లా నాయకులు గాని చొరవ తీసుకొని పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయాలని కార్యకర్తలను కోరుకున్నారు.

## రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష

**పాతకొత్తచెరువు, నాగసముద్రం గ్రామాలను సందర్శించిన అనంతపురం డిఎంహెచ్ఓ డా. ఇబి దేవి**



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు మండల పరిధిలోని పాత కొత్త చెరువు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల, నాగసముద్రం పిహెచ్సి నందు అనంతపురం జిల్లా డిఎంహెచ్ఓ డా. ఇబి దేవి సందర్శించారు. ఈ సందర్భంగా డా. ఇబి దేవి అన్ని కౌంటర్లను సందర్శించి, జెఎసి క్యాంపులలో అందించాల్సిన అన్ని సేవలను అందించాలని ఆదేశించారు. ల్యాబ్ కౌంటర్ల డ్రగ్ కౌంటర్లను తనిఖీ చేసారు. అలాగే అన్ని మందుల లభ్యతను క్రాస్ చెక్ చేసారు. మరియు ఫ్లిప్ చార్ట్ల ద్వారా ఎన్సిడిలు మరియు జీవనశైలి మార్పుల గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో డాక్టర్ రవిశంకర్, వైద్యాధికారులు డాక్టర్ ఎస్ నవీన్‌బాబు, డాక్టర్ సాయి ప్రశాంత్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ శివాని, హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్‌వైజర్లు, సీహెచ్ఓలు, ఎంపీహెచ్ఏలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. కార్యక్రమంలో డీపీఎంవో డాక్టర్ రవిశంకర్, వైద్యాధికారులు డాక్టర్ ఎస్ నవీన్‌బాబు, డాక్టర్ సాయి ప్రశాంత్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ శివాని, హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్‌వైజర్లు, సీహెచ్ఓలు, ఎంపీహెచ్ఏలు, ఏఎన్ఎంలు, 104 సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొట్రికే మధుసూధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొట్రికే యువసేన



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** మాజీ శాసనసభ్యులు కోట్రికే మధుసూదన్‌ను మంగళవారం కోట్రికే యువసేన కసాపురం అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కసాపురం దేవేంద్ర, కృష్ణ, లక్ష్మన్న, రామాంజనేయులు, ప్రతాప్, భీమన్న కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గర్భవతులకు ఆరోగ్య విషయాలపై అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు ప్రతిరోజు పోషక విలువలు కలిగిన తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ను ఆహారంగా తీసుకోవాలని డాక్టర్ పివి అనికేత్, ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పివి అనికేత్, డాక్టర్ వినీత హాజరైన గర్భవతులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్లు మాట్లాడుతూ గర్భవతులు సకాలంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అదేవిధంగా రక్తహీనత నిర్మూలనలో భాగంగా ఐరన్ టాబ్లెట్లు వాడాలన్నారు. బిడ్డ ఆరోగ్యంగా పెరగడం కోసం కాల్షియం టాబ్లెట్లు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. ఆరోగ్య విద్యా బోధకులు వెంకటరమణ గర్భవతులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు ఆహారంగా తీసుకుంటే ఖనిజ లవణాలు, విటమిన్లు లభ్యమై తల్లి బిడ్డ క్షేమంగా ఉండే అవకాశం ఉందన్నారు. గర్భవతి సమయంలో రక్తహీనత ఏర్పడకుండా రక్తం అభివృద్ధి చెందడానికి కావలసిన ఆహార పదార్థాలను ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రంలో లభించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లభించే ఉచిత సేవలను గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయించుకుంటే శ్రేయస్కరమని, కాన్పు కోసం 108 వాహనాన్ని, ప్రసవం తర్వాత ఇంటికి తిరిగి రావడానికి 102 వాహనం అలాగే గ్రామాల్లో సంచరించే 104 వాహనాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. గర్భవతులు ప్రసవం కోసం ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు సురక్షితం అని తద్వారా మాత, శిశు మరణాలను అరికట్టవచ్చని చెప్పారు. సాధారణ ప్రసవం కావడానికి కావలసిన జాగ్రత్తలను వివరించారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు చౌడప్ప, నాగరత్న, స్టాఫ్ నర్స్ ఫర్జానా, ఎల్టి భవాని, ఎం ఎల్ హెచ్ పి లు పవన్ కళ్యాణ్, చందన, దివ్యభారతి, ప్రియాంక, ఫార్మాసిస్ట్ హరిత, ఏఎన్ఎం నీలావతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్తు స్టార్టర్ ను ఎత్తుకెళ్లిన దుండగులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలోని కురుబ లింగమూర్తికు చెందిన రైతు పొలంలో ఉన్న స్టార్టర్ బాక్స్ తాళం చెవిని తొలగించి విద్యుత్ స్టార్టర్ బాక్స్ ను గుర్తుతెలియని వ్యక్తులు రెండు రోజుల కిందట ఎత్తుకెళ్లిన సంఘటన జరిగిందని రైతు తెలిపారు. ఈ సందర్భంగా రైతు కురుబ లింగమూర్తి మాట్లాడుతూ తనకున్న 5ఎకరాల పొలంలో బోరుబావు క్రింద కంది పంట సాగు చేస్తూ జీవనం సాగించేవాడినని యధావిధిగా మంగళవారం ఉదయం సాగు చేసిన కంది పంటను పరిశీలించటకు వెళ్ళగా విద్యుత్ స్టార్టర్ బాక్సుకు ఉన్న తాళం చెవిని విద్యుత్ కేబుల్ వైరింగ్ తొలగించి స్టార్టర్ని ఎత్తుకెళ్లారని తెలుసుకున్నాడని, దాదాపు 8 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు గత పది రోజుల క్రిందట కౌవులు రైతు రంగన్న గౌడ్ కు చెందిన మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి సమీపంలో ఉన్న తోటలో స్టార్టర్ బాక్స్, డ్రిప్ వైరు, ఒక తార్భాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని తెలిపారు. వరుసగా ఈ సంఘటనలు జరగడంతో చుట్టుపక్కల ఉన్న బోరు బావులు కింద సాగు చేసే రైతులు బెంబేలెత్తుతున్నారని రైతులు వాపోయారు.

## వృద్ధురాలు ఆత్మహత్య

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాయల్ చెరువు గట్టుపై కడుపునొప్పి తాకలేక వృద్ధురాలు కుసుంబి(65) ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా మంత్రాలయం రామాపురం గ్రామానికి చెందిన కుసుంబి గత పది సంవత్సరాల క్రితం బతుకుతెరువు కోసం పెద్దవడుగూరు మండలం కృష్ణపాడు గ్రామంలో తమలపాకులు వ్యాపారం నిమిత్తం అక్కడే స్థిరపడి వ్యాపారం చేసుకునేవారు. అయితే ఆమెకి ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఆమెకి తరచూ కడుపునొప్పి రావడంతో పలుచోట్ల చూపించిన ప్రయోజనం లేకపోయింది నయం కాకపోవడంతో మంగళవారం ఉదయం తన అన్న ఇంటి వద్దకు వెళ్లి వస్తానని చెప్పి ఈ యాడికి మండలం రాయల్ చెరువు గ్రామంలోని చెరువు కట్టపై ఒక వేప చెట్టుకు తన చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.



## రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీవో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒకటో సచివాలయం సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం అయిందని ఎంపీడీవో అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా చేసిన మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈ సురక్ష ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివిధ జబ్బులు ఉన్నవారికి అనంతపురం స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య పరీక్షలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమన్నారు. ముఖ్యంగా మరి సీరియస్ గా ఉన్న వారికి కూడా పరీక్షలు నిర్వహించి అనంతపూర్ కు రిఫర్ చేయడం జరుగుతుందని ముంబై రమేష్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కాసా చంద్రమోహన్, అవుకు రాజు, తిరుపతి వెంకట రాముడుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని హెచ్.ఎల్.సి కెనాల్ సమీపంలో రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం సాయంత్రం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. 40 నుంచి 50 ఏళ్ల వయస్సు మధ్య గల వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. గమనించిన రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన ఉపాధ్యక్షులుగా తిరువీధుల లోకేష్ నియామకం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం ఉపాధ్యక్షులుగా తిరువీధుల లోకేష్‌ను నియమించారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని వైశ్య హాస్టల్లోని ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుల మనోజ్, జిల్లా అధ్యక్షులు సిరుగుప్ప వెంకటేశ్వర్లు.. తిరువీధుల లోకేష్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్య మహాసభ సంఘం పేర్కొన్నారు. తనను ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుల మనోజ్, జిల్లా అధ్యక్షులు సిరిగుప్ప వెంకటేశ్వర్లు కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కర్ణాటకమ్ సత్య, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రసవాలు నిల్

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి పరిస్థితి నెలకొందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా జిల్లా పరిధిలో డి సి హెచ్ ఎస్ నేతృత్వంలో అనంతపురం తో పాటు సింగనమల కొన కొండ్ల కళ్యాణదుర్గం ఉరవకొండ చెన్నై కొత్తపల్లి మడకశిర ధర్మవరం రొల్ల కొత్తచెరువు గుత్తి పామిడి లతోపాటు ఏరియా ఆసుపత్రులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ ఆయా ఆసుపత్రుల పరిధిలో ప్రసవాలు చేసేందుకు అవకాశం ఉన్న జిల్లా కేంద్రానికి పంపి చేతులు దులుపుకుంటున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిధిలో వైద్యులు ఉన్నప్పటికీ వారు కేవలం చిన్నపాటి వైద్యాన్ని చేసి కుంటి సాకులు చెబుతూ గర్భవతులను తరిమేస్తున్నారు. తప్పని పరిస్థితి ల్లో జిల్లా కేంద్రానికి వచ్చిన గర్భవతులకు వేయప్రయాసాలతో ప్రతిరోజు వందల సంఖ్యల ప్రసవాలను ఇక్కడ ఉన్న వైద్యులు పూర్తి చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఏరియా ఆసుపత్రిలో తమ పరిధిలో ఉన్న వాటిని పూర్తిచేస్తే తమకు ఇంత ఇబ్బంది ఉండదని ఇక్కడ ఉన్న వైద్యులు వాపోతున్నారు. ప్రసవాలు చేసేందుకు కేవలం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికే అన్ని వసతులు ఉన్నాయనుకోవడం సబబు కాదని వారు వాపోతున్నారు. వారి వారి పరిధిలో గర్భవతులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వారిదేనని వారు పెద్ద ఎత్తున స్పష్టం చేస్తున్నారు.

### పట్టించుకోని ఉన్నతాధికారులు

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో డి సి హెచ్ ఎస్ ఉన్నతాధికారులు కనీసం వాటి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయా ఆసుపత్రుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తుంటే జిల్లా కేంద్రానికే పరిమితమవుతున్న అధికారులు ఆయా ఆసుపత్రులను అభివృద్ధి బాటలో నడిపించేందుకు కనీస చర్యలు కూడా తీసుకోకపోవడం దారుణమని వాపోతున్నారు. జిల్లా పరిధిలోని ఓ ఆసుపత్రిలో కనీసం గర్భవతుల డేటాను కూడా నమోదు చేయకుండా అక్కడి వైద్యాధికారులు నిర్లక్ష్యం వహించిన సంబంధిత ఉన్నతాధికారి నిద్రావస్థలో ఉండి ఎలాంటి చర్యలు తీసుకోలేదని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ పరిధిలో ఉన్నప్పటికీ అక్కడ వైద్యాధికారులు ఉన్నారా లేదా ఎందుకు ప్రసవాలు జరగడం లేదని అంశానికి సంబంధించి ఎలాంటి నివేదికలను కానీ సమావేశాలు అవగాహన సదస్సులు కానీ నిర్వహించకపోవడం దారుణమని పెద్ద ఎత్తున ఆందోళనలు పడుతున్నారు. వీటికి సంబంధించి జిల్లా కేంద్రానికే పరిమితమైన ఉన్నతాధికారి ఆయా ప్రాంతాలలో పర్యటించకుండా కేవలం తూతూ మందిరంగా వ్యవహారాలు నడిపిస్తుండడంతో ఇలాంటి దారుణమైన పరిస్థితి నెలకొందని అంటున్నారు. ఇప్పటికైనా నిద్రవస్తాలో ఉన్న అధికారులు మేల్కొని ఆయా పరిధిలో ఉన్న ఆసుపత్రులలో పురసవాలు జరిగేందుకు చొరవ చూపాలని కోరుతున్నారు.

# కూలిన బ్రిడ్జి పరిశీలించిన

## - ఏపీఐఐసి చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం కణేకల్ మండలం అయ్యప్ప శివాలయంలో ఆదిగానిపల్లి గ్రామ అయ్యప్ప స్వాములు ఇరుమురిడి పూజ కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి పాల్గొన్నారు. అలాగే హెచ్ఎల్సి అధికారులతో మాట్లాడుతూ చెరువు దగ్గర కూలినా బ్రిడ్జ్‌ను పరిశీలించి గంగలాపురం గ్రామం మరియు రచ్చుమర్రి గ్రామ ప్రజలుకు రాకపోకలకు త్వరగా రహదారిని ఏర్పాటు చేస్తామని ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కె ఉషారాణి, వైసీపీ నాయకులు యర్రగుంట కేశవ్ రెడ్డి, కణేకల్ మండలం కన్వీనర్ ఆలూరు చిక్కన్న, మాజీ సొసైటీ చైర్మన్ చంద్రమోహన్ రెడ్డి, కళేకుర్తి గ్రామ సర్పంచ్ కె భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ బోయ మరెన్న, ఆదిగానిపల్లి మణికంత, గోపాల్ స్వామి, కణేకల్ మండలం వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే

# మైనారిటీలకు రక్షణ

మొదటి పేజీ తరువాయి



స్వార్థంతో వాటిని రద్దు చేశాడన్నారు. తెలుగుదేశం పాలనా కాలంలో రాయదుర్గం నియోజకవర్గంలో దాదాపు 18 మసీదుల రిపేర్లు, మౌళిక వసతులకు నిధులను మంజూరు చేశామన్నారు. దాదాపు రూ.1.30 కోట్లు రాయదుర్గం, డీ. హీరెహల్, కనెకల్లు మండలాల్లో షాది మహాళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశామన్నారు. టీడీపీ హయాంలో ప్రారంభించిన సదరు భవనాలను వైసీపీ ప్రభుత్వం ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. స్వయం ఉపాధి కోసం యువతకు రాయితీ నిధులను ఎగ్గొట్టిన దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీదేనన్నారు . అజిజియ షాది మహల్ ను తాను ఎంపీగా ఉన్నప్పుడు కట్టించానని గుర్తు చేశారు. అరబిక్ కాలేజిలో చదువుతున్న నిరు పేద బాలికలకు కూడా సొంత డబ్బులతో స్కాలర్ షిప్ లను మంజూరు చేశామన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం గతంలో తెలుగుదేశం ప్రభుత్వం 27 పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ముస్లింలను దారుణంగా మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి మైనార్టీ ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతాడని కాలవ శ్రీనివాసులు గుర్తు చేశారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో జగన్ రెడ్డిని చిత్తుగా ఓడించడానికి మైనార్టీలు సిద్ధంగా ఉన్నారని కాలవ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సాలర్ బాషా,అత్తర్ చాంద్ బాషా, మాజీ గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ గౌస్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కడ్డిపుడి మహబూబ్ భాష, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఉస్మాన్, జీలాన్, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, సనావుల్ల, జామీల్ ఖాన్, నియోజకవర్గ పరిశీలకులు పర్వీన్ తాజ్, హమీద్, బాబా ఫక్రుద్దీన్, సైపుద్దిన్, గఫర్, చమన్, జావీద్, చాంద్, ముజ్జు, మహబూబ్ బాషా, ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగించడం చాలా దుర్మార్గం

## జీవో నంబర్ 2ను వెంటనే రద్దు చేయాలి - పి గోవిందమ్మ, అనురాధ



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాల్ మండల కేంద్రంలో 29వ రోజు యధావిధిగా దీక్షలు కొనసాగాయి. అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తక్షణమే జివోను ఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 29రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం ఈ ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య విలువలను ఏమాత్రం ఖాతరు చేయని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను క్రూరచట్టాల ద్వారా అణచివేయాలని చూడడాన్ని చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడంతోనే సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందకు ఎమర్జెన్సీ కాలం నాటి నల్లచట్టం 'ఎస్మా'ను అంగన్వాడీలపై ప్రయోగించి సమ్మెను నిషేధించడంతో పాటు, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం అత్యంత దుర్మార్గం. న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం తీవ్ర అభ్యంతరకరం, తెలియజేస్తున్నాం. ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నది. నా అక్కచెల్లెలు అని మాట్లాడే ప్రభుత్వ నేతలు ఎస్మా ద్వారా ఆ అక్కచెల్లెల గొంతు నొక్కాలని చూస్తే పర్యావసానాలు కూడా తీవ్రంగానే వుంటాయన్నారు. ప్రభుత్వ నియంతృత్వ వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోవిందమ్మ, మండల నాయకులు రూప, అనురాధ, లలిత, ఎన్ లోకేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మండల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్.

# ఎన్నికల నేపథ్యంలో రెండు రోజుల్లోపు ప్రతి పోలింగ్ స్టేషన్ ని తనిఖీ చేయాలి

## ఎన్నికల కమీషన్ ఫార్మాట్లో నివేదికలు సమర్పించాలి

## జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికల నేపథ్యంలో రెండు రోజుల్లోపు ప్రతి పోలింగ్ స్టేషన్ ని తనిఖీ చేయాలని, ఎన్నికల కమీషన్ ఫార్మాట్లో నివేదికలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉరవకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు రెండు రోజుల్లోపు ప్రతి పోలింగ్ స్టేషన్ ని తనిఖీ చేయాలన్నారు. ఆయా పోలింగ్ స్టేషన్ లలో కనీస సదుపాయాలు ఉన్నాయా లేదా, పోలింగ్ స్టేషన్లు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఎంత దూరంలో ఉన్నాయి, అన్ని ఒకే రూట్ లో ఉన్నాయా, గ్రామాల్లో సమావేశం నిర్వహించి ఇంతకుముందు ఆయా గ్రామాల్లో కక్షలు, గొడవలు, కొట్లాటలు ఏమైనా జరిగాయా, పోలింగ్ రిగ్గింగ్ ఏమైనా జరిగిందా, రీ పోలింగ్ ఏమైనా జరిగిందా, తదితర అన్ని అంశాలపై నివేదికలు అందజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమాచారం పెట్టుకుని సాధ్యమైనంత వేగంగా రిపోర్టు అందించాలన్నారు. రెండు రోజుల్లో ప్రతి ఒక్క పోలింగ్ స్టేషన్ ని పరిశీలించి నిర్ణీత ఫార్మాట్లో నివేదికలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఈఆర్ఓ వెంకటనారాయనమ్మ, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, బెలుగుప్ప, కూడేరు, వజ్రకరూరు, విడపనకల్లు, ఉరవకొండ మండలాల తహసీల్దార్ లు, సెక్టోరియల్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో నిరుపేదలకు మెరుగైన వైద్యం

## ఆమిద్యాలలో రెండోదశ జగనన్న ఆరోగ్య సురక్ష

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే



లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఈవోఆర్డి చంద్రమౌళి, గ్రామ సర్పంచు శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆమిద్యాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. గ్రామాల్లో ప్రతి మంగళవారం, పట్టణ కేంద్రంలో బుధవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటింటిని సందర్శించి గుర్తించిన దీర్ఘకాలిక వ్యాధులతో పాటు గర్భిణి, బాలింతలు, శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో 355 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ శైలజ గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ ఎన్ టి వైద్యులు డాక్టర్ అర్జున్ చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా, సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎం డి షఫీ, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, సి హెచ్ ఓ, ఎమ్ ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, సి ఓ భగవాన్దాస్ పాల్గొన్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వైసిపి నాయకులు

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ



నాయకుల గొల్ల సురేష్ స్వామి, తొండే వెంకటేశ్ స్వామి, అయ్యప్ప స్వామి భక్తులు శబరిమల అయ్యప్పస్వామి దివ్యక్షేత్రం దర్శనం కోసం బయలుదేరిన ఇరుముడి కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి, ఎంపీటీసీ సభ్యులు ఏర్రిస్వామి, గోవింద, వైసిపి నాయకులు హిర్దేహాల్ మంజు, గోవర్ధన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.





## నిజాలు నిర్భయంగా రాసేపత్రిక నేటి దినపత్రిక సూర్య... ఎంపీడీవో,ఏవో

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలకు ప్రజలకు అధికారులకు వారధిగా ముందుండి నడుస్తున్న నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్ను , డైరీలను ఆవిష్కరించిన ఎంపీడీవో విజయభాస్కర్, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య నిజాలు నిర్భయంగా రాస్తూ దమ్మున్న పత్రికగా పేరు ఉందన్నారు. సమాజంలో జరిగే ఓడి దడకలను ప్రభుత్వానికి, అధికారులకు ప్రజలకు కనువిప్పు కలిగేలా ఉన్నది ఉన్నట్లు రాయడమే సూర్య దినపత్రిక అన్నారు. ఇలాగే ముందుకు సాగాలని ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణలో నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ కృష్ణయ్య,ఈ ఓ ఆర్ డి వెంకటలక్ష్మి, గార్లదిన్నె పంచాయతీ సెక్రెటరీ రవిచంద్ర, కల్లూరు పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి, బాబా తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి కార్యకర్తలతో మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి సమావేశం

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని నగరూరు గ్రామంలో మంగళవారం మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి టిడిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తొలుత తొలత గ్రామంలోని టిడిపి నాయకుడు వేణు ప్రకాష్ రెడ్డి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. అనంతరం షిరిడి సాయిబాబా ఆలయం వద్ద కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్క కార్యకర్త తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఎలాంటి అపోహలకు పోవద్దని గెలిచేది చంద్రబాబు నాయుడు అని అధికారంలోకి తెలుగుదేశం పార్టీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, చవ్వా గోపాల్ రెడ్డి, మధురాజు, బొట్టు శేఖర్, చందు మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.



## సభకు భారీగా తరలిన వైసీపీ నాయకులు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర జరుగుతున్నందున పామిడి పట్టణం మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజా నాయకుడు చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమంది కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. సామాజిక బస్సు యాత్రలో ప్రజానాయకుడు చెన్నకేశవరెడ్డిని బస్సు యాత్ర ముందర అభిమానులు జై చెన్నకేశవ జై జై చెన్నకేశవ అంటూ వైవిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి వైవిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ చెన్నకేశవరెడ్డిని పూలతో తప్పేట్లతో అభిమానులు పండగ వాతావరణం నెలకొన్నది ప్రజానాయకుడు కత్తిరిమల చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ 2024లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే మనమందరం కలిసికట్టుగా పనిచేసి ఇక్కడకు వచ్చిన కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేస్తే అధికారం వస్తుంది వెంకట్రాంరెడ్డి కూడా మంత్రి పదవి రావడం ఖాయం ఎందుకంటే రాష్ట్ర చరిత్రలో ఏ శాసనసభ్యుడు కూడా చేయలేని పని అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నేను మీకోసం ఎల్లప్పుడూ పనిచేస్తానని ఎన్నికల సమయంలో చెప్పాడు మాట తప్పకుండా ఏ రోజు కూడా ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు కూడా ఏదైనా ఆపద వస్తే నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నటువంటి శాసనసభ్యుడు ఏదిఏమైనా మరొకసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోతున్నది ఇక్కడికి వచ్చిన ప్రజలను చూసే కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి మనమందరం కలిసికట్టుగా పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అ...అ..అధికారి ఆ సామే!!

మొదటి పేజీ తరువాయి

ఇంతింతై వటుడంతై ఎదిగిన అప్పటి ఈ చిరుద్యోగి ఇప్పుడు ఉన్నతాధికారిగా.. ఈయన అక్రమాస్తులు టచ్ చేస్తే ప్రభుత్వం ఒక సంక్షేమ పథకాన్ని అమలు చేయొచ్చట అంటున్నారు కొందరు విశ్వసనీయ సమాచార వర్గాలు.

ఆయన, ఆయన బినామీ ఆస్తులకు సంబంధించి ఎవరైనా అమాయకులు ఇన్ని ఆస్తులు ఎలా అని ప్రశ్నిస్తే? మా నాన్న ఉద్యోగి అంటూ బుకాయిపు మొదలు పెడతాడట ఈ ఉద్యోగి.



అంతేకాదు సుమీ ఈయనకు ఏపీ మొత్తంగా దర్యాప్తు సంస్థలైన అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్ శాఖల ఉన్నత అధికారులు డిజి స్థాయిలో పరిచయాలు ఉన్నాయట, వారంతా ఈయన చెప్పే ప్రతి దానికి డూడూ బసవన్నలా తల ఊపుతారట అన్న ప్రగల్బాలు పలువురు వద్ద ప్రస్తావించాడని సమాచారం. ఇతని అవినీతి, అక్రమ కా. కాసుల దాహం ఆఖరికి దేహశుద్ధి చేయించుకునే స్థాయికి దిగజారిందని తెలిసింది. ఈయన పని చేస్తున్న తిరుపతిలో ఒకసారి ఈ సారును బాగానే దేహశుద్ధి చేశారని సమాచారం. ఇదే కాదు సుమీ అనంతలో కూడా మన సారు బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గా పనిచేశారు అన్న విషయం కొందరికే తెలుసు. అప్పుడు సైతం ఈయన అక్రమ కాసుల దాహానికి దేహశుద్ధి తప్పలేదనీ తెలిసింది. అవినీతిలో రాటు తేలిన ఈ కుమార్ కు గురువు వైజాగ్‌లో వందల కోట్ల ఆస్తులతో అడ్డంగా అవినీతి నిరోధక శాఖకు దొరికిన ఆకుమారే అని సమాచారం. ఆ కుమార్ అనంతలో ఏసీపీ ( అసిస్టెంట్ సిటీ ప్లానర్ ) గా ఉన్న సమయంలో ఈ కుమార్ ఆయన కింద బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గా పని చేశారని తెలిసింది. ఇంత అవినీతి, అక్రమాస్తుల ఆరోపణలు ఉన్న ఈయనకు సొంత ఊరిలో అది కూడా ఎన్నికల సమీపిస్తున్న సమయంలో ఉన్నతంగా పెద్దపీట వేసి ఆ శాఖలో ఈ ప్రభుత్వంలో ( టిడిపికి వీర విధేయుడు )నీ ప్రోత్సహిస్తున్నారంటే ఒకింత ఆశ్చర్యానికే ఆశ్చర్యం కలగక మానదని సొంత శాఖ ఉద్యోగులే పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఏమో గుర్రం ఎగరావచ్చు అన్నట్లుగా ఈసారి ఎన్నికలకు కాదు మళ్ళీ వచ్చే ఎలక్షన్లకు ఆ రాజకీయ పార్టీ నుండి ఈయన టికెట్ కూడా ఆశిస్తున్నారని తెలిసింది. అంత ఇంత కాదు చార్తాడంత అవినీతి చరిత్రను మూట కట్టుకున్న పులి తోలు కప్పుకున్న తోడేలు వలె ఈ ఉద్యోగి అక్రమ కాసుల కోసం అడ్డదారులు తొక్కుతున్న ప్రస్థానాన్ని కాసింత లోతుగా మేజర్ న్యూస్ విశ్లేషణ చేస్తే...ఇలా మొదలైంది...

అనంతనగరంలోని 39 వ డివిజన్, 57వ సచివాలయం అనుకొని దాదాపు 80 సెంట్లు ( ఈ స్థలానికి ఆయన కొడుకు, అన్నదమ్ముల బినామీ ) స్థలం లో ఓ ఇన్ఫ్రా డెవలపర్స్‌కు అప్పగించాడు ఎవరికి అనుమానం రాకుండా. అంతా వారిదే అన్నట్లుగా. ఈ నిర్మాణానికి సంబంధించి ఎవరిది? ఈ నిర్మాణాలు ఏంటి? అన్నట్లుగా మేజర్ న్యూస్ వివరాలను సేకరించగా ఆదిలోనే కాదు అంశపాదులో కూడా అడుగడుగునా అవినీతి అక్రమాలు కనిపించాయి. ఆ శాఖ అంతా మా సారుదే కదా అన్నట్లుగా అరకొర సెట్ బాక్స్ తో ప్రభుత్వానికే టోకరా, మోడల్ బిల్డింగ్ అంటూ ట్రైనీ కలెక్టర్ కళ్ళకే గంతులు కట్టి మోసం చేసిన ఎన్నో విషయాలు వెలుగు చూసాయి. ఈ బహుళ భవంతికి సంబంధించిన మొత్తం సమాచారాన్ని మరో కథనంలో వివరిస్తాం అంతకుముందు అ... అ...అధికారి ఆసామే! అన్న దానికి ఓ క్లారిటీ ఇస్తూ మేజర్ న్యూస్ పాఠకులకు సవివరంగా...ఈ సారు బంధువులు గాండ్ల భాస్కర్ కుటుంబీకులు. వీరు ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే ఫేమస్. వీరికి ఆస్తులు కూడా తాత తండ్రుల కాలం నుండే పూర్వీకులవి సమాజంలో కూడా నిజాయితీపరులు అనే పేరుంది. వీరి ఆస్తులు చూసి ఈ సారు వారికి ఎందులోనూ తక్కువ కాకూడదనే చిరు ఉద్యోగి నుండి ఇలా ఉన్నతంగా అధికారిగా ఎదిగే లెక్కలేనన్ని ఆస్తులు ( బినామీలు, రక్త బంధువుల పేరున) సంపాదించారని తెలిసింది. ఈ ఆస్తులు అన్ని ఆయన తండ్రి పోలీసు ఉద్యోగంలో ఉన్న సమయంలో సంపాదించాడని ( రిటైర్డ్ సీఐ, విశ్రాంతి పొందే మూడు నెలలకు ముందు పదోన్నతి ) సంపాదించారని ప్రతి ఒక్కరి వద్ద గొప్పలు చెప్పుకుంటున్నారని సమాచారం. ఆ సారు పోలీస్ అధికారిగా ఎంత సంపాదించాడో కానీ ఈ ప్లానింగ్ సార్ కు మాత్రం ఈ ప్రాంతాల్లో... హైదరాబాదు, బెంగళూరు మహానగరాలతో పాటు వైజాగ్, నెల్లూరు, కర్నూలు నంద్యాల, తిరుపతి, అనంతనగరంలోని మొదటి రోడ్డు, బళ్ళారి రోడ్డులతో పాటు పలుచోట్ల వ్యాపారాలు, అధునాతన భవంతులు ఉన్నాయని పక్కా విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈయన అనంతనగరంలో బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గా ( భవంతుల అనుమతులు ఆఫ్ లైన్ ) ఉన్న సమయంలో మేసిన లెక్కే కోట్లు డాటాయని సమాచారం. ఇలా అక్కడి నుండే తన చార్తాడంతా అవినీతి ప్రస్తానాన్ని మొదలుపెట్టి కుబేరుడుగా నిఘా సంస్థల ఉన్నత అధికారులనే శాసించే స్థాయికి చేరుకున్నానన్న కండ ధైర్యంతో మిన్నకున్నాడని సమాచారం. మరింత సమాచారం మరింత విశ్వసనీయ వర్గాల ద్వారా మీ మేజర్ న్యూస్ పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తాం.



## ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో 'సాధికార సామాజిక బస్సు యాత్ర'

### హాజరైన పలువురు ప్రముఖులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ పరిధిలో స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణ కేంద్రంలో నిర్వహించిన సాధికార సామాజిక బస్సు యాత్రలో ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, నందిగామ సురేష్, శాసన సభ సభ్యులు మరియు అనంతపురము పార్లమెంట్ సమన్వయకర్త మాలగుండ్ల శంకర్ నారాయణ, రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు అలీ, స్థానిక మునిసిపల్ చైర్ పర్సన్ ఎన్ భవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సామాజికంగా, ఆర్థికంగా మరియు రాజకీయంగా ప్రాధాన్యత ఇస్తూ, సామాజిక సాధికారత మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిన ఘనత ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని, బహుజనుల బాగు కోరే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని రానున్న రోజుల్లో మరొక్కమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ప్రజలపై ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షులు, వివిధ కార్పోరేషన్ డైరెక్టర్లు, చైర్ పర్సన్లు, నియోజక వర్గ జడ్.పి.టి.సి లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## పెన్నహోబిలం హుండీల ఆదాయం రూ.22,71లక్షలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని మంగళవారం లెక్కించినట్లు ఆలయ అధికారి కె విజయ్ కుమార్ తెలిపారు. స్వామి



దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో ఆరు హుండీలో సమర్పించిన నగదును లెక్కించినట్లు వెల్లడించారు. 106రోజుల్లో భక్తులు ముడుపులుగా హుండీల్లో వేసిన మొత్తాలను ఉదయము నుంచి సాయంత్రం వరకు లెక్కించినట్లు తెలిపారు. నగదు కానుకలు రూ. 22,71,551లు, 2.205మిల్లీ గ్రాములు బంగారం,20.650 గ్రాముల వెండి భక్తులు స్వామి వారికి సమకూరినట్లు చెప్పారు. ఉరవకొండ డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీ అధికారి , ఇన్స్పెక్టర్ కె. రాణి పర్యవేక్షణలో హుండీ ల్లో కానుకలను లెక్కించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు హనుమాన్ సేవా సమితి, ఆలయ సిబ్బంది, అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది ఏ అయూబ్ భాష భక్తులు పాల్గొన్నారు.

## జయహెూ బీసీ ప్రచార రథాన్ని

### ప్రారంభించిన... శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :**జయహెూ బిసి ప్రచార రథాన్ని శింగనమల నియోజకవర్గం దిశభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆలం నరసా నాయుడు జిల్లా పార్టీ కేంద్ర కార్యాలయం దగ్గర ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. జయహెూ బీసీ కార్యక్రమానికి అనంతపురం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాల్లా నాగేంద్ర, మండల కన్వీనర్ పాండు,అనంతపురం పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి గోసుల సుబ్బయ్య , మాజీ మండల కన్వీనర్ గోరకాటి వెంకటేష్. నియోజకవర్గ బీసీ కార్యదర్శి నారాయణస్వామి. ఐ టిడిపి మండల అధ్యక్షులు మదమంచి శ్రీధర్. తదితరులు బీసీ సంఘం నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై ఓటర్లకు అవగాహన

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం నందు ఈవీఎం (ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) యొక్క పనితీరుపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన తహసిల్దార్ ఉషారాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్



లను ఉపయోగించి ఓటు ను ఏ విధంగా వేయలో , ఓటరు ఎంచుకున్న అభ్యర్థికే ఓటు వేశామా లేదా అనునది వివిపిఏటి ద్వార ఎలా నిర్ధారించుకొవాలి అను విషయాలుపై అవగాహన కలిగించడం జరిగినది. ఈవీఎం అనునది బ్యాటరీ ఆధారిత యంత్రం, కావున దీనిని టాంపరింగ్ చేయడం జరగదని, కావున ఓటు యొక్క విశ్వసనీయతను ఈవీఎం పరీక్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఆఫీసర్లు, ఏవో సోమశేఖర్, ఈఓఆర్‌డి వెంకటలక్ష్మి, ఎంఈఓ, తారచంద్ర నాయక్ , బాబా , బిఎల్ఓ లు పాల్గొన్నారు.

## నేటి నుండి మండల స్థాయిలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమం : ఎంపీడీవో

గార్లదిన్నె మేజర్ న్యూస్ మండల స్థాయి లో నేటి నుండి ఆడుదాం. ఆంధ్ర క్రీడలను నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో విజయ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... మండలంలోని అన్ని గ్రామ సచివాలయ పరిధిలోని నిర్వహించిన క్రీడలు పూర్తయ్యాయని గ్రామస్థాయి నుండి కబడ్డీ కోకో బ్యా ట్మెంటన్ క్రికెట్ తదితర క్రీడలలో గెలిచిన జట్లు మండల స్థాయిలో నిర్వహించే పోటీలలో తలపడతాయన్నారు. మండల కేంద్రమైన కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న క్రికెట్ గ్రౌండ్ మైదానంలో క్రీడలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసమని ఎంపీడీవో విజయ భాస్కర్ తెలిపారు.

## నిరుద్యోగ యువతకు శిక్షణ ఉద్యోగ అవకాశాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు కీట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నందిగామ (విజయవాడ) లో హెల్త్ కేర్ కౌన్సిలర్/కోఆర్డినేటర్ కోర్సులలో శిక్షణ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు అడ్మిషన్ కోఆర్డినేటర్ హరిప్రసాద్ తెలిపారు. కిడ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్ కేర్ కోర్సులో నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యాల శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలన్నారు. 19 ఏళ్ల నుంచి 30 ఏళ్ల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. వారికి నందిగామ (విజయవాడ) లో 60 రోజులపాటు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనంతో పాటు వసతి సౌకర్యాన్ని కల్పిస్తామని తెలిపారు. వారికి హెల్త్ కేర్, కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, వర్క్ ప్లేస్ ఎథిక్స్ లో శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షణ అనంతరం వారికి కార్పొరేట్ హాస్పిటల్స్ హెల్త్ కేర్ విభాగాలలో నెలకు 20వేల పైబడి జీతంతో ఉద్యోగాల అవకాశాలను కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9000487423 నంబర్కు సంప్రదించాలన్నారు.

## 104లో ఉద్యోగ అవకాశాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో 104 లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి, వీరేంద్ర రెడ్డి తెలియజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 104 పరిధిలో డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. డ్రైవర్లు హెవీ లైసెన్స్, పదవ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్కు ఏదైనా డిగ్రీ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న డి సి హెచ్ ఎస్ కార్యాలయం పరిధిలోని 104 కార్యాలయంలో తమ బయోడేటాను అందించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9177002479, 8790119419 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ నాయకులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నంలో వైఎస్ఆర్సిపి నాయకులు నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిల ఉంటూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడంలొ నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తెస్తున్న నేటి దినపత్రిక సూర్య మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే పిఏ హరినాథ్ రెడ్డి బుక్కపట్నం మేజర్ సర్పంచ్ కత్తే నాగలక్ష్మి రాజు వైస్ ఎంపీపీ పార్వతీ పతంజలి ఎంపిటిసి నీలూరి పద్మావతి ఈశ్వర్ యువ నాయకులు చిట్ర నారాయణ స్వామి మండల ప్రధాన కార్యదర్శి పసల నాగభూషణ మండల మైనార్టీ కన్వీనర్ ఖాదిర్ భాష ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మల్లికార్జున అగ్రహారం బాబు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జనసేనలోకి ప్రముఖ విద్యా సంస్థల అధినేత..

- సాదరంగా ఆహ్వానించిన పవన్‌కళ్యాణ్
- బ్లూమూన్ విద్యాసంస్థల చైర్మన్ చేరికతో పార్టీశ్రేణుల హర్షం
- నాయకుడిగా కాదు.. ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా
- జనసేన పార్టీ నాయకులు మంచి శివశంకర్

**కదిరి, మేజర్‌న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తుండడంతో కదిరిలో రాజకీయ వాతావరణం రోజు రోజుకు వేడెక్కుతోంది. ఇప్పటికే తెలుగుదేశం, వైసీపీ అభ్యర్థులను అధిష్టానం ప్రకటించింది. ఎవరికి వారు ఎన్నికలలో గెలుపుకోసం తహతహలాడుతున్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ అభివృద్ధికి కార్యకర్తల కష్ట నష్టాలను తెలుసుకొంటూ ముందుకు సాగుతున్నారు. టిడిపి, జనసేన పొత్తుతో సార్వత్రిక ఎన్నికలకు వెళ్తున్నారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుం డడంతో పార్టీల్లోకి చేరికలు ఊపందుకొంటున్నాయి. పట్టణంలో ప్రముఖ విద్యా సంస్థల అధినేత జనసేన పార్టీలోకి చేరడంతో ఆ పార్టీ మరింతగా నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతోందని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు. గత కొన్నేళ్ల క్రితం విద్యా సంస్థలను నెలకొల్పి నియోజకవర్గ వ్యాప్తంగా విద్యను అందజేస్తూ ముందుకెళ్తున్నారు. మరో వైపు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో పేరు ప్రఖ్యాతలు కల వ్యక్తి జనసేన పార్టీలోకి చేరడంతో ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్య వాదాలు తెలుపుతున్నారు.



### పవన్‌కళ్యాణ్ సమక్షంలో పార్టీలోకి చేరిక..

బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త మంచి శివశంకర్ సోమవారం మంగళగిరిలోని జనసేనపార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సమక్షంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్బంగా పవన్‌కళ్యాణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రముఖులు జనసేనలోకి చేరారు. బ్లూమూన్ విద్యాసంస్థల చైర్మన్‌తో పాటు అఖిల భారత సమాఖ్య అధ్యక్షులు గువ్వల శ్రీనివాసులు, చిన్నపరెడ్డి తదితరులు పార్టీలోకి చేరడంతో వారందరిని సాదరంగా ఆహ్వానించి పార్టీ అభివృద్ధికి పాటు పడాలన్నారు రాబోవు ఎన్నికలలో సమర్థవంతంగా పనిచేసి పార్టీ గెలుపుకు పాటు పడాలని తెలిపారు. ప్రముఖులు జనసేనలోకి చేరడంతో ఉమ్మ డి జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యా వంతులు పార్టీలోకి రాడడంతో వారి సూచనలు, సలహాల మేరకు మరింత స్థాయిలో పార్టీ అభివృద్ధి చెందుతుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



- ఊపిరి ఉన్నంత వరకు పార్టీ కోసం పనిచేస్తా ...
- నాయకుడిగా కాదు.. సేవకుడిగా ముందుంటా
- జనసేన పార్టీ నాయకులు మంచి శివశంకర్ :

ఊపిరి ఉన్నంత వరకు జనసేన పార్టీ కోసం పనిచేస్తానని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, బ్లూమూన్ విద్యా సంస్థల అధినేత మంచి శివశంకర్ తెలిపారు. మంగళవారం కదిరి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వచ్చే ఎన్నికలలో ఎదుర్కోవాల్సిన అంశాలు, పార్టీ నిర్ణయాల పట్ల క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు, వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాల పట్ల పూర్తి స్థాయిలో చర్చించారు. అనంతరం నూతనంగా పవన్‌కళ్యాణ్ సమక్షంలో పార్టీలోకి చేరిన శంకర్, శ్రీనివాసులు, చిన్నపరెడ్డిలను జనసేన పార్టీ శ్రేణులు పూల మాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్లూమూన్ విద్యా సంస్థల అధినేత,ప్రముఖ పారిశ్రామిక వేత్త మంచి శివశంకర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చేరామన్నారు. వాస్తవానికి విస్తృత సమావేశానికి హాజరయ్యామన్నారు. ఇకపై నెలలో 15రోజులు పాటు చురుగ్గా పనిచేస్తామని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బైరవ ప్రసాద్, చలపతి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీలను నిర్వీర్యం చేసిన సీఎం

**- జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నిధులు కేటాయించకుండా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందని జనసేన రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్



పెండ్యాల శ్రీలత విమర్శించారు. మంగళవారం ఆమె మాటమంతి కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక రాజీవ్ నగర్ పంచాయితీకి సంబంధించిన ముత్యాలమ్మ కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒంటెద్దు పోకడలకు పోయి పంచాయతీ వ్యవస్థలను నిర్వీర్యం చేసి వాటికి నిధులు కేటాయించకుండా పంచాయితీలలో మౌలిక సదుపాయాల కొరతకు కారణమయ్యాడని ప్రస్తుతం ఇక్కడ రాజీవ్ కాలనీ పంచాయతీలో పెద్ద ఎత్తున నీటి ఎద్దడి ఉందని అంటూ జనసేన టీడీపీ ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో లోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు ఆర్థిక సహాయం మొదలగు మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందడానికి దోహదపడే పథకాలు ఉన్నాయని కనుక ప్రతి ఒక్కరూ జనసేన టిడిపి ఉమ్మడి పార్టీలకు ఓటు వేసి ప్రజా ప్రభుత్వ స్థాపనకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సబ్సిడీ రుణాలకు సద్వినియోగం చేసుకోండి : ఏడి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండలంలోని పాడి రైతు సోదరులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా పాడి పశువులు వున్న రైతులకు పశువుల షెడ్ లను ఇవ్వటానికి ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయని ఏడి రత్నకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 2



పశువుల షెడ్ కు 1 లక్ష రూపాయలు, 4 పశువుల షెడ్ కు 1.5 లక్షల రూపాయలు, 6 పశువుల షెడ్ కు 1.8 లక్షల రూపాయలు ఇస్తామన్నారు .కనుక మండలం లోని ఆసక్తి కల రైతులు బుక్క రాయ సముద్రం, కొట్టాలపల్లి రైతులు బుక్కరాయ సముద్రం పశు వైద్య శాల సహాయ సంచాలకులను, మండలంలోని ఇతర గ్రామాల రైతులు కొర్రపాడు పశువైద్య శాలలో పశు వైద్య అధికారిని సంప్రదించాల్సినదిగా కోరడమైనది. ఈ పథకంలో 50% ఎస్సీ, ఎస్టీ లబ్ధి దారులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

## జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అల్లుగుండు సచివాలయంలో మంగళ వారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంను అధికారులు నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా ఎంపీపీ రమణా రెడ్డి, కన్వీనర్ హైదర్వలి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల పాలి టవరం అని, అనేక రకాల వైద్య సేవలు అందుబా టులో ఉన్నాయని ప్రజలు సద్విని యోగం చేసుకో వాలని కోరారు. డాక్టర్ కల్ప నారెడ్డి, సిఎచ్వో రామచం ద్రారెడ్డి, కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# రాముల వారి అక్షింతలను ఇంటింటికి పంపిణీ



రామగిరి మేజర్ న్యూస్ : భారతదేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అయోధ్య శ్రీరాములు ప్రతిష్ట సందర్భంగా అక్షింతలను మంగళవారం రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామం రాముల వారి దేవాలయంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీరామ చిత్రపటాన్ని ఊరేగిస్తూ రామ కీర్తనలతో భజన నిర్వహించారు. అలాగే అయోధ్య శ్రీరాములు వారి అక్షింతలను ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది.

# భవిష్యత్తుకు గ్యారెంటీకి విశేష స్పందన..

## - పోలేపల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ..

రామగిరి మేజర్ న్యూస్: నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని టిడిపి సీనియర్ నాయకులు పరంధామ యాదవ్, టిడిపి కన్వీనర్ సుధాకర్ ,ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ పేర్కొన్నారు . మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు మంగళవారం రామగిరి మండలంలోని పోలేపల్లిలో భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు పంచుతూ మేనిఫెస్టోలోని పథకాలను గూర్చి వివరించారు. అలాగే స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు నారా చంద్రబాబు నాయుడు గ్యారెంటీ అని చెప్పారు. ప్రజలందరి ఆదరణతో ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విజయం సాధించబోతుందని ,ఇందుకు ప్రతి కార్యకర్త తనవంతుగా శక్తివంచన లేకుండా పనిచేసి టిడిపి విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని వారు తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తుంటే విశేష స్పందన వస్తోందని వారు తెలిపారు. దీన్నిబట్టి చూస్తే నియంతృత్వ పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ఎటువంటిదో అర్థమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చికెన్ సెంటర్ కు సంబంధించిన సామాన్లు చోరీ..



చెన్నేకొత్తపల్లి:, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని వెంకటంపల్లి రోడ్డులో గల ప్రభుత్వ పాఠశాల పక్కన తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుడైన బలిజ శ్రీధర్ బతుకు తెరువు కోసం చికెన్ సెంటర్ నడుపుతున్నాడు. గత సంవత్సరం డిసెంబర్ నెల 28వ తేదీన కొందరు వైసీపీ నాయకులు షాపును ఖాళీ చేయాలని హుకుం జారి చేశారు. కానీ తెదేపా నాయకుల ధైర్యంతో అదే విధంగా షాపును నడుపుతున్నాడు. ఆ ఘటన మరువక ముందే నిన్నటి సాయంత్రం యధావిధిగా షాపుకు తాళాలు వేసుకొని ఇంటికి వెళ్లగా తెల్లవారుజాము 4 గంటల సమయంలో కోళ్లు వచ్చాయని లోడు దింపుకొనుటకు వెళ్ళగా అక్కడ కోళ్ల కోసం చేయించిన కోళ్ల బోను, మాంసాన్ని కొట్టడానికి ఉపయోగించే మొద్దు, తదితర వస్తువులను అపహరించి తీసుకెళ్లారు. విషయాన్ని తెలుగుదేశం పార్టీ పెద్దలకు చేరవేయగా వారి సూచనలతో చెన్నేకొత్తపల్లి మండల స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలసి ఫిర్యాదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారికి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాడెం సూర్యనారాయణ రెడ్డి, పల్లి రాఘవరెడ్డి, వార్డ్ నెంబర్ నారాయణరెడ్డి, మాజీ ఫీల్డ్అసిస్టెంట్ శివ, ఉత్తర కుమార్ రెడ్డి, గంగన శివారెడ్డి, దుకాణయాజమాన్య శ్రీధర్ పాల్గొన్నారు.

# గర్భిణీలకు అన్నదానం..



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : సోమందేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణిలకు ఆన్నదానం చేశారు. తేదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సబిత వెంకటేశ్వర్లు ప్రతి వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణీలకు అన్నదానం చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం స్థానిక తేదేపా నాయకులు వెంకటరా ముడు, డివి ఆంజనేయులు, ప్రభుత్వ వైద్యుల చే గర్భిణిలకు అన్నదానం చేయించారు. ఈ కార్యక్రమంలో తేదేపా కార్యకర్తలు మద్దిలేటి, రమేష్, ప్రపులా, శిరిష, రాము, నాగేంద్ర పాల్గొన్నారు.

# సోమందేపల్లి స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన సోమందేపల్లిలో మంగళవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ను డి.ఎస్.పి హుస్సేన్ పీరా తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మట్కా, పేకాట, మద్యం, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని డిఎస్పి సూచించారు. సిఐ రాజా రమేష్ ఎస్ఐ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల సునీతమ్మ

## - వైసిపి 25కుటుంబాలు టిడిపిలోకి చేరిక



రాప్తాడు, మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గం మరియు మండలం బండమీదపల్లి గ్రామంలో మంగళవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల సునీతమ్మ పాల్గోన్నారు. ఈ సందర్భంగా బండమీదపల్లి, వరిమడుగు గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు 25కుటుంబాల వారు ఆయా గ్రామస్తుల ఆధ్వర్యంలో బండమీదపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. బండమీదపల్లి గ్రామం నుంచి, యర్రగుంట పక్కీరా రెడ్డి, వార్డు మెంబర్ ఎర్రగుంట వరలక్ష్మమ్మ, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జామకాయల పక్కీరప్ప, ముట్టాల సల్లప్ప, ఆకుల పెద్ద లింగరాజు, అంకె గంగాధర్, జామకాయల జిట్టా కృష్ణప్ప, గజ్జల గోపాల్, జి.ఎల్ లక్ష్మీనారాయణ, అలాగే వరిమడుగు గ్రామానికి చెందిన గోసల చంద్రశేఖర్, వడ్డే ఆదినారాయణ, సాకే సురేష్, సాకే లక్ష్మణరావు, సాకే అశోక్ కుమార్, వంకల నారాయణస్వామి, గుజ్జల కదిరప్ప, జామకాయల లక్ష్మీనారాయణ, జామకాయల శ్రీకాంత్, జామకాయల చందు, అంకే కదిరప్ప, గుజ్జల సల్లన్న, సాకే కోనయ్య, చవ్వల మారుతి, చవ్వల హరి, చవ్వల శేఖర్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

## - శ్రీ సత్యసాయి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఎస్ కృష్ణారెడ్డి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : గ్రామ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని, వైద్యులుగా తాము గ్రామ ప్రజలందరికీ ఆరోగ్య విషయంలో తగిన వైద్య చికిత్సలు అందించడం మాకెంతో సంతోషంగా ఉందని శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. కృష్ణారెడ్డి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ జి. తిప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ధర్మపురి గ్రామపంచాయతీ ధర్మపురి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 వ విడత కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కూడా పాల్గొని కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. అనంతరం కృష్ణారెడ్డి తిప్పయ్య మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డు యొక్క ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. నేడు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డు యొక్క పరిధిని ఐదు లక్షల నుండి 25 లక్షల వరకు పెంచడం జరిగిందని, ఇంటిలో ఎవరో ఒకరు ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని దాని ద్వారా వైద్య సేవలను పొందాలని తెలిపారు. జేఏఎస్ లో ఎంపికైన వారికి కంటి అద్దాలను కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. నాడు ప్రజలకు స్పెషలిస్ట్ వైద్యులచే పరీక్షలు నిర్వహించామని, వివిధ రక్త పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలు ఉన్నవారికి కూడా వైద్య చికిత్సలను అందించామని తెలిపారు. ఈ శిబిరంలో 320మంది రోగులు పాల్గొన్నారని, వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశామన్నారు. తదుపరి ఒకరికి కంటి ఆపరేషన్ ఎంపిక జరిగిందని, 28 మందికి కంటి అద్దాలకు ఎంపిక చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ దిలీప్ కుమార్, కంటి డాక్టర్ ఉరుకుందప్ప, సిహెచ్ఎస్ కళావతి ఏవో అబ్దుల్ నబీ, ఏఎన్ఎం, ఎమ్మెల్ హెచ్పి/సిహెచ్ఓ, హెల్త్ సూపర్వైజర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన పుష్పం సుధాకర్ రెడ్డి

పెనుకొండ, మేజర్ న్యూస్ : మంగళవారం హిందూపురంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని పెనుకొండ వైఎస్ఆర్సిపి నాయకులు కుప్పం సుధాకర్ రెడ్డి కలిసి పెనుకొండ నియోజకవర్గ తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుప్పం సుధాకర్ రెడ్డి కి ఉషశ్రీ చరణ్ గెలిపించండి, అభిప్రాయ బేధాలను పక్కన పెట్టండి భవిష్యత్తులో మంచి జరుగుతుందని, దానికి నాది భరోసా అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 2024నూతన డైరీ ఆవిష్కరణ చేసిన సవితమ్మ..



పెనుకొండ, మేజర్ న్యూస్ : పెనుగొండ పట్టణంలోని సవితమ్మ కార్యాలయంలో మంగళవారం నాడు నేటి దినపత్రిక సూర్య2024 నూతన డైరీని సవితమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ వాస్తవాలకు ప్రతిబింబం సూర్య దినపత్రిక అని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వారి సమస్యలను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవడం అభినందకరమైన విషయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఈరుగంటి చంద్రశేఖర్, త్రివేంద్ర నాయుడు, సూర్య దినపత్రిక ఆర్సి ఇంచార్జ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మావటూరులో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



పెనుకొండ, మేజర్ న్యూస్ : పెనుకొండ మండలం మావటూరు గ్రామం నందు మంగళవారం క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభించబడింది. వైఎస్ఆర్సిపి నాయకులు పుప్పం సుధాకర్ రెడ్డి విన్నర్స్ టీంకుగాను రూ.50000లు, రన్నర్స్ టీంకుగాను రూ.25000లు బహుమతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు, ఈదులబలాపురం నాగభూషణ్ రెడ్డి, సుగుణాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మురళి, ఎంపీటీసీ శివయ్య, విజయభాస్కర్ రెడ్డి,డీలర్ శీనప్ప, గోపాల్ రెడ్డి, మరియు మావటూరు గ్రామయువత క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు.

# ఎమ్మెల్యే బాలకృష్ణను కలిసిన నవీన్ కుమార్



పెనుకొండ, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం లోని చౌడేశ్వరి కాలనీ హిందూ పురం శాసనసభ్యులు ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాల యంలో మర్యాద పూర్వకంగా హిందూపురం జనసేన టౌన్ కమిటీ సెక్రెటరీ కే నవీన్ కుమార్ కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాయలసీమ సింహ గర్జన సభను
## జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గం లోని వేపుకుంట గ్రామం లో భారత చైతన్య యువజన పార్టీ.. హిందూపురం వరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా మండలంలోని లింగారెడ్డిపల్లి, దేవరపల్లి, బండమీద పల్లి గ్రామాలలో ఇంటింటికి తిరిగి భారత చైతన్య యువజన పార్టీఅధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ అనంతపురంలో జరిగే రాయలసీమ సింహ గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం హిందూపురం వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసమే భారత చైతన్య యువజనపార్టీ ఆవిర్భవించిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ఈ పార్టీ లక్ష్యం అన్నారు. ముఖ్యంగా బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఎదగడానికి ఈ పార్టీ దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని రాయలసీమ సింహ గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు హిందూపురం వరప్రసాద్ యాదవ్. నూరు మహమ్మద్.. జయమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ సీఎం జగన్ ధ్యేయం



రొళ్ల, మేజర్ న్యూస్ : రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా నిర్మించాలన్నదే సీఎం జగనన్న ధ్యేయమని సర్పంచ్ చిన రంగప్ప పేర్కొన్నారు. మంగళవారం రత్నగిరి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రములో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల తో పాటు వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యాంగా ఉంచడానికి ఈ కార్యక్రమం అమలు చేసారన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికహార మాసోత్సవంలో భాగంగా ప్రోటీన్స్, విటమిన్స్ కలిగిన ఆహార పదార్థాల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు సృజన, ఐసీడీఎస్ సూపర్వైజరు సన్నమ్మ,, ఈఓఆర్డీ కృష్ణప్ప, పంచాయతీ, రెవిన్యూ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతికి తరలిరండి

### - మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు కిష్టప్ప

అమడగూరు, మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఈనెల 11న మండల కేంద్రంలోని చౌడేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వ హిస్తున్నట్లు మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షు లు వల్లీపి క్రిష్టప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు కుల మతా లకు, పార్టీలకు అతీ తంగా ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ఆయన సూచించారు. అనంతరం వృద్ధాశ్ర మంలో అనాథ వృద్ధు లకు సేవా కార్యక్ర మాలు తోపాటు, పలు సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మండ లంలోని ప్రతి వడ్డెర సోదరులందరూ, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

## పంగ నామాలతో మున్సిపల్ కార్మికుల నిరసన



కదిరి, మేజర్ న్యూస్ : మంగళగిరిలోని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద తమ డిమాండ్ పరిష్కరించాలని మున్సిపల్ మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. మంగళవారం నిరసన దీక్ష వద్ద పంగ నామాలు తో నిరసన చేపట్టారు. తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకుండా కాలయాపన చేస్తోంద న్నారు. ఈ కార్యక్ర మంలో మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) యూని యన్ జిల్లా కోశాధికారి ఎస్. తిరుపాల్, అధ్యక్షులు జే.జనార్దన్, కార్యదర్శి కే. బాలకృష్ణ, ట్రెజరర్ ఎం.సూరి, సి. రామాంజులు, ఎస్.రాజు, పి. నరసింహ మూర్తి, ఎం. రాజేష్, కే. చెన్నకృష్ణ, కే. కృష్ణ కుమార్, పి. చంద్రప్ప, కే. శ్రీనివా సులు, ఎం. రామాం జులు సిఐటియు నాయకులు జగన్మోహన్, బాబ్జాన్, రామ్మో హన్ తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ వ్యాధితో రెండు కాళ్లు కోల్పోయిన మహిళకు చేయూత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : షుగర్ వ్యాధితో బాధపడుతూ రెండు కాళ్లు కోల్పోయి కుటుంబం పోషణ ఇబ్బంది పడుతున్న కళ్యాణ్ దుర్గం రోడ్డు పరిధిలోని ఝాన్సీ అనే మహిళకు అనంత రెడ్ డ్రాప్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిత్రులు చంద్ర శేఖర్ సహకారంతో మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంత రెడ్ డ్రాప్స్ సభ్యులు సర్దార్, రాజు, శేఖర్, మహమ్మద్, భాస్కర్, ముకేశ్, బబ్లు, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి వైసీపీలో తీవ్రమైన అసమ్మతి..

- కదిరిలో డాక్టర్ కడపల ఇంటిలో అసమ్మతి నేతలు అత్యవసర సమావేశం
- తమ మాట అధిష్టానం పరిగణలోకి తీసుకోకపోతే.. తాము కడపల బాటలోనే
- వైసీపీ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, నాగేంద్రకుమార్‌రెడ్డి, ఇంద్రజిత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి



**కదిరిటౌన్, పుట్టపర్తి టౌన్ మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండగా పుట్టపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీలో పార్టీలోని ముఖ్య నాయకులు తీవ్ర అసమ్మతి వ్యక్తమవుతోంది. ఇటీవల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తున్నారని సూర్య దినపత్రికలో ప్రచురితం కావడంతో పుట్టపర్తి వైసీపీలో ప్రకంపనలు మొదలయ్యాయి. అందులో భాగంగా మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన మాజీ సమన్వయకర్త, వైకాపా సీఈసీ సభ్యులు కొత్త కోట సోమశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దేశాయి నాగేంద్రకుమార్‌రెడ్డి, ఇంద్రజిత్‌కుమార్‌రెడ్డి, లోచర్ల భాస్కర్‌రెడ్డిలు కదిరి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కడపల ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగానే కడపలతో తాము మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చామని.. తాము రాజకీయం మాట్లాడలేదని వారు పేర్కొనడం వంతుగానే మారింది. అయితే రానున్న ఎన్నికలలో వైసీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి టికెట్ ఇస్తే ఆయనను ఓడిస్తామని ఇటీవల కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి పేర్కొనడం జరిగింది. కాగా పుట్టపర్తి నియోజకవర్గంలో భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు, తప్పుడు కేసులు పెట్టడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని అసమ్మతి నాయకులు తీవ్రంగా ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి టికెట్ ఇస్తే పార్టీ ఓడిపోవడం ఖాయమని ఇప్పటికే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు కొత్తకొట సోమశేఖర్‌రెడ్డి అనుచరులు పేర్కొంటున్న విధానం కొనసాగుతోంది. దుద్దుకుంటకు టికెట్ ఇస్తే.. భవిష్యత్తులో చోటు చేసుకొనే పరిస్థితులను చర్చించడానికి కడపల స్వగృహానికి వచ్చినట్లు వైసీపీ నాయకుల నుంచి అందిన విశ్వసనీయ సమాచారం. దుద్దుకుంట టికెట్ ఇస్తే వైసీపీకి మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని, అంతే కాకుండా నియోజకవర్గంలో పార్టీని చిత్తు ఓడించడానికి కూడా వెనుకాడమని నాయకులు బహిరంగంగానే ప్రకటించారు. అయితే నియోజకవర్గంలో సీనియర్ నేతగా ఉన్న డాక్టర్ కడపల మోహన్‌రెడ్డితో ఇదే విషయాన్ని చర్చించినట్లు సమాచారం. ఎమ్మెల్యే కాకుండా పార్టీలో మరెవరికైనా టికెట్ ఇస్తే గెలిపించడానికి తామంతా కలిసి కట్టుగా చేస్తామని వారంతా ఓకే మాటపైకి వచ్చిన విధానం కొనసాగుతోంది. అధిష్టానం తమ పట్టించుకోకుండా దుద్దుకుంటనే ప్రకటిస్తే.. తామంతా డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి బాటలో నడుస్తామని, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు కడపల సిద్దమయ్యారని, తాము కూడా పార్టీకి రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతామని అసమ్మతి నాయకులు పేర్కొంటున్నారు. ఓ వైపు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో పుంజుకొంటుండగా.. వైసీపీలో అసమ్మతి నాయకులతో కుదేలవుతోంది. ఏదీ ఏమైనా వైసీపీ అసమ్మతి నాయకులు కలయిక ఇక వైసీపీని గట్టి దెబ్బే అని వారి అనుచర వర్గాలు పేర్కొన్నాయి. వైఎస్ షర్మిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపడుతారని, పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము వైసీపీని వీడాలని నిర్ణయానికి వచ్చారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి సైతం అసమ్మతి నాయకులైన కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి, నాగేంద్రకుమార్‌రెడ్డి, ఇంద్రజిత్‌రెడ్డి, లోచర్ల భాస్కర్ రెడ్డిలను ఆహ్వానించారని, త్వరలోనే తమ నిర్ణయం సైతం ప్రకటిస్తామని వారు పేర్కొన్నట్లు సమాచారం. శ్రీ సత్యసాయి జిల్లాలో ఇక వైసీపికి ఆ పార్టీ నాయకులే గుదిబండగా తయారై.. పార్టీని ముంచేశారని ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. అసమ్మతి నాయకులతో రాజీనామాలు చేస్తే పుట్టపర్తి నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ అయ్యే పరిస్థితులు దాపురించాయని వారి అనుచరులు పేర్కొంటున్నారు.

## కళ్లకు గంతలు కట్టుకొని అంగన్వాడీల నిరసన

నల్లమాడ, మేజర్ న్యూస్ : అంగన్వాడీల సమ స్యల పరిష్కారం కోసం గత 29 రోజులుగా అనేక రకాలుగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని, అందులో భాగంగానే మంగళ వారం స్థానిక ఎంపీ డీవో కార్యాలయం ముందు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మీనా రాయణ హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం పట్ల ప్రభుత్వానికి లేద న్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయిం దన్నారు. ముఖ్యంగా సుప్రీంకోర్టు ఇచ్చిన జీవో ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సూచిం చిన రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్క రించకుండా అంగ న్వాడీల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలం బిస్తుందని పేర్కొన్నారు. 26వేల రూపా యలు జీతం పెంచాలని, మెయిన్ వర్కర్ల తో పాటు మినీ వర్కర్లకు జీతాలు చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తిం చాలని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాక మునుపు పాదయాత్ర సందర్భంలో తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాం డ్ చేయడం న్యాయం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కన్నా ఆంధ్ర రాష్ట్రంలో అంగన్వాడీలకు వెయ్యి రూపాయలు అదనంగా జీతం ఇస్తానని ఆనాడు మాట ఇచ్చి ఈనాడు మార్చారన్నారు. ఇప్పటికైనా సలహా దారుల సూచనలు కాకుండా తమ న్యాయమైన సమస్యలను ముఖ్యమంత్రి గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్ రంగమ్మ సెక్టార్ లీడర్స్ పద్మావతి, లక్ష్మీదేవి, అరుణమ్మ, మేరీసుజాత, కమలమ్మ ,గంగాదేవి, కమలా బాయి, రమణమ్మ, రత్నమ్మ, లీలావతి, రామాంజనమ్మ ,ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఉన్నారు.



## జెకెపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన..

అమడగూరు, మేజర్ న్యూస్:
జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదలకు శ్రీరామ రక్ష ఎంపీడీవో ము నెప్ప పేర్కొన్నారు. మంగళవారం జేకేపల్లి గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష – 2హెల్త్ క్యాంప్ నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి వివిధ రకాల వ్యాధులతో బాధపడు తున్న రోగులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక వైద్యుల ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, 300 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీవో మునెప్ప మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదలందరికీ కార్పొరేట్ స్థాయిలో ఆరోగ్యం అందించా లని ఉద్దేశంతో, ప్రతి ఇంటికి, ప్రతి గడపకు వైద్య సిబ్బంది సంద ర్శించి ఆయా కుటుం బాలలో వివిధ జబ్బులతో బాధప డుతున్న వారిని గుర్తించి వారికి అవసరమయ్యే వైద్య పరీక్షలతోపాటు, ఉచితంగా అవస రమయ్యే మందులు పంపిణీ చేసేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ద్వారా వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయిం చిందని వారు పేర్కొ న్నారు. మొదటి విడత జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మండ లంలో అన్ని గ్రామ పంచాయతీలలో ఎంత విజయవం తంగా జగనన్న ఆరో గ్య సురక్ష క్యాంపు ల ద్వారా చికిత్సలు నిర్వహించామన్నారు. రెండో విడతగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాల యాలలో హెల్త్ క్యాంపులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే ప్రభుత్వం ఆరో గ్యశ్రీ ద్వారా అన్ని రకాల వ్యాధులకు 25 లక్షలు మేర ఉచితంగా వైద్యం అందించేందుకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ కార్య క్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అందులో భాగంగా ఈ క్యాంపు ద్వారా 25 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులు అందజే యన్నట్లు వారు తెలి పారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ నరసమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వైద్యాధికారిని మోనా, అపర్ణ, వైద్య సిబ్బంది ఫక్రుద్దీన్, ఇర్ఫాన్ భాష, సచివాలయ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# కంది కొనుగోలుపై చర్యలు చేపట్టాలి : జాయింట్ కలెక్టర్


అధికారులతో సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా జిల్లాలో కందులు సాగుచేసిన రైతుల నుండి కనీస మద్దతు ధర నిర్ణయించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో జిల్లా అగ్రి బోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ అశ్వత్థ నాయక్, డి.ఎస్.ఓ వంశీకృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, మార్కెటింగ్ ఎడి మూర్తి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ గీతా, సిపిఓ విజయ కుమార్, ఏడీఏలతో కలిసి కందుల కొనుగోలుపై జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కందులు పండించిన రైతులు లబ్ధి పొందే విధంగా వారి నుండి కందులు కొనుగోలు చేయుటకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు పండించిన పంటలపై దళారుల ప్రమేయం లేకుండా, రైతులు మోసపోకుండా కనీస మద్దతు ధర పొందే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కందుల కొనుగోలు చేసే ప్రక్రియకు సంబంధించి రైతులు రైతు భరోసా కేంద్రమునకు సంప్రదించి పంట అమ్మకానికి స్వచ్ఛందంగా సమ్మతి తెలిపే విధంగా కొనుగోలుపై ప్రభుత్వ నిబంధనలపై పూర్తిగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో ఉన్న ధరల దృష్ట్యా రైతులకు మరింత లబ్ధి పొందే విధంగా ప్రస్తుత జిల్లా కమిటీ ప్రత్యేక చొరవ చూపాలని, ప్రభుత్వం సమకూరుస్తున్న సదుపాయాలను కరపత్రాలు, ఫ్లెక్సీ బ్యానర్లు ,గోడ పత్రికల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించి రైతులను చైతన్యవంతులుగా చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంది రైతుల సౌకర్యార్థం సంబంధించి ప్రత్యేకంగా ఒక కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. తద్వారా కందుల కొనుగోలు యొక్క ఆవశ్యకత ప్రభుత్వ లక్ష్యం మేరకు అధిక మోతాదులో కందులను కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కంది రైతులకు సంచులను ప్రభుత్వమే సమకూరుస్తుందని , కళ్ళంలో పట్టు కూలీ మరియు లోడింగ్ కూలీ అలాగే కల్లం నుండి రవాణకు అయ్యే ఖర్చులు కూడ ప్రభుత్వమే భరిస్తుదనే విషయాలను రైతులు గుర్తించాలన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## టిడిపి క్రియాశీల కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు జెండాలు..

### – అందజేసిన మాజీ మంత్రి సునీతమ్మ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : టిడిపి యాప్ నిర్వహణలో, క్రియాశీలకంగా పని చేసిన వారిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ గుర్తించి, ఎంపికైన నాయకులు, కార్యకర్తలకు గౌరవపూర్వకంగా తెలుగుదేశం పార్టీ జెండాలను పంపింది. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ క్రియాశీల నాయకులకు కార్యకర్తలకు జెండాలను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రత్యేక గుర్తింపు జెండాలు అందుకున్న వారిలో టిడిపి ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, సోషల్ మీడియా అధ్యక్షుడు బాల ఉజ్జినప్ప, మాజీ కన్వీనర్ వెంకట్ నారాయణ, వడ్డేపల్లి నారాయణస్వామి, సిద్దలాంపురం, ఉపేంద్ర ధనంజయ తదితరులు ఉన్నారు.

## నాణ్యతకు మారుపేరు ఏసీసీ సిమెంట్



అనంతపురం కార్పొరేషన్ ,మేజర్ న్యూస్: నాణ్యతకు మారుపేరు ఏ.సి.సి సిమెంట్ అని కంపెనీ ఆంధ్ర సేల్స్ మేనేజర్ కిరణ్ కుమార్ అన్నారు. ఏ.సి.సి సిమెంట్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో రాయల్ పంక్షన్ హాల్ లో డీలర్లు కు, కాంట్రాక్టర్లకు అవగాహన సదస్సు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర సేల్స్ హెడ్ కిరణ్ కుమార్ రాయలసీమ టెక్నికల్ ఆఫీసర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన టెక్నాలజీతో నాణ్యవంతంగా తయారైందన్నారు. ఏసీసి సిమెంట్ ద్వారా కలిగే ప్రయోజనాలను డీలర్లకు మేస్త్రీలకు క్షుణ్ణంగా వివరించారు ఈ కార్యక్రమంలో పట్టణ డీలర్లు మరియు కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

## 193 చెరువులకు నీరు నింపే సిద్ధాంతంతో వైయస్సార్ రైతు విజయ సంకల్ప యాత్ర

### – ఎంపీపీ శ్రీధర్ రెడ్డి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి శాసనసభ సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కరువు మండలాల్లో సాగునీరు త్రాగునీరు లేక చలించిపోయిన ఎమ్మెల్యే శ్రీధర్ అన్న ప్రతిపక్షంలో ఉన్నప్పుడే దుద్దుకుంట ఫౌండేషన్ పేరుతో ట్యాంకర్ల ద్వారా ప్రజల దాహార్తిని తీర్చారన్నారు ఈ ప్రాంతం అభివృద్ధి చెంది సస్యశ్యామలంగా ఉండాలంటే నీరు ఉండాలని సంకల్పించి 193 చెరువులకు నీరు నింపే సిద్ధాంతంతో కరువు మండలాల ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి పాదయాత్రలో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వివరించడం జరిగింది అధికారంలోకి వచ్చిన వెంటనే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీరు నింపి రైతులకు సుభిక్షంగా ఉన్నారన్నారు రైతులు విజయ సంకల్పం పేరుతో 19వ తేదీ పాదయాత్ర జరుగునని బుక్కపట్నం మండల వ్యాప్తంగా ఉన్న నాయకులు పార్టీ కార్యకర్తలు గృహసారథులు వాలంటీర్లు మండల ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ రైతు సంకల్ప విజయ యాత్రను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే పి ఏ హరినాథ్ రెడ్డి బుక్కపట్నం మేజర్ సర్పంచ్ కత్తే నాగలక్ష్మి రాజు వైస్ ఎంపీపీ పార్వతీ పతంజలి ఎంపీటీసీ నీలూరి పద్మావతి ఈశ్వర్ యువ నాయకులు చిట్ర నారాయణస్వామి మైనార్టీ మండల కన్వీనర్ ఖాదర్ భాషా మండల ప్రధాన కార్యదర్శి పసల నాగభూషణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లికార్జున అగ్రహారం బాబు వాలంటీర్లు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గర్భిణీలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కీర్తన , డాక్టర్ సాయి నాగ శ్రీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృ సురక్ష అభియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం వ్యక్తిగత పరిశుభ్రత , ఆసుపత్రి కాన్పులు గురించి వివరించారు. రక్త హీనత వున్నవారికి ఐరన్ సుక్రోజ్ అందించారు. 46 మంది గర్భవతులకు రక్త పరీక్షలు నిర్వహించారు. గర్భవతులకు బొప్పేపల్లి సర్పంచ్ డి. సుబ్బారెడ్డి తన స్వంత ఖర్చులతో అందరికీ భోజన సదుపాయం కల్పించారు ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ లక్ష్మీనారాయణమ్మ, ఎం పి హెచ్ ఎస్ విజయలక్ష్మి, ఎంపిహెచ్ఎస్ రాము, డిపిఎమ్ఓ రామచంద్ర, హెల్త్ అసిస్టెంట్లు లు భాస్కర్, ప్రతాప్ రెడ్డి , ఎల్టి హరికృష్ణ , ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎంలు ఆశా లు, పాల్గొన్నారు.

## డయల్ యువర్ డిఎం కార్యక్రమం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి డిపో పరిధి లోని ముఖ్యమైన సర్వీసుల వేళల నుప్రయాణికుల కోరిక మేరకు మార్చు తామని కదిరి డిపో మేనేజరు బి.మైనోద్దీన్ తెలిపారు. మంగళ వారం డయల్ యువ ర్ డిఎం కార్యక్రమం సాయంత్రము 4 నుండి 5 గంటల వరకు ఆఫీసులో నిర్వహించారు. బెంగుళూరు బస్సుల సమయం మార్చాలని తనకల్లు కు చెందిన షేక్ బాబ్ జాన్ కోరారు. బెంగు బస్సులు తనకల్లు మీదుగా వున్నవాటికి రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని సురేంద్రబాబు కోరారు. తలుపుల మండలం లోని భూపతివారి పల్లికి సెలవుది నములలో సైతం బస్సులు నడపాలని శంకర రెడ్డి, వెంకట రమణ, వసుధలు కోరారు. దొన్నికోట మీదుగా నల్లమాడ, ఒడిసిలకు బస్సు సౌకర్యము కల్పించా లని నరేష్, మూల ప్పగారిపల్లి కోరారు. డి.చెర్లోపల్లి, దొన్నికోట రూట్లో కురుమాలకు బస్సు నడపాలని లోకేష్, నల్లమాడ కోరారు. ముదిగు బ్బ, మొలక వేముల, నల్లమాడ, ఒడిసిలకు బస్సును ప్రవేశపెట్టా లని రవీంద్ర రెడ్డి, నల్లమాడ కోరారు. పై సర్వీసులను రూట్ సర్వే నిర్వహించి, డిమాండును బట్టి బస్సులు నడుపు తామని డిపో మేనేజ రు బి.మైనోద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్లు పాల్గొన్నారు.



# జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ని కలిసిన పల్లెపు సోమశేఖర్



**కదిరి, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను మంగళగిరి లోని ఆ పార్టీ కేంద్ర కార్యాల యంలో మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా పవన్ కళ్యాణ్ కి సోమశేఖర్ సన్మానించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీలు పనిచేయడం తో పార్టీ అభ్యర్థుల విజయం సాధించడం ఖాయమని పేర్కొ న్నారు. సత్య సాయి జిల్లా వ్యాప్తంగా వచ్చే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ పొత్తు ప్రభంజనం ప్రశ్నిస్తుందని పవన్ కళ్యాణ్ కు వివరిం చినట్లు ఆయన తెలిపారు.

## మాదిగల ఐక్యత చాటేలా ఆత్మీయ సమ్మేళన మహాసభ



**అనంతపురం రూరల్ మెదక్ న్యూస్ :** మాదిగల ఐక్యత చాటేలా ఈనెల 30, 31 తేదీలలో ఆత్మీయ సమ్మేళన మహాసభ నిర్వహిస్తున్నట్లు సీనియర్ దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని అంబేద్కర్ భవన్లో మాదిగల ఆత్మీయ కలయిక కేపీ నారాయణస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా దాదాపు 24 సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో మాదిగలు అత్యధిక జనాభా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. మాదిగల ఐక్యత కోసమే ఈనెల 30 ,31 తేదీలలో పెద్ద ఎత్తున మాదిగ ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహిస్తున్నామని, జిల్లావ్యాప్తంగా దళిత సంఘాల న్ని ఒకే వేదిక పైకి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే ఓ కమిటీ ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తామని నాయకులు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో దళితులు ఎక్కడ సీట్లు కేటాయించిన ఐక్యంగా కలిసి గెలిపించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బీసీఅర్ దాస్, బీకేఎస్ ఆనంద్, మధు మాదిగ, ఎల్లన్న, తిరుపాలు, బాల పెద్దన్న, బంగి నాగ, చెన్నకేశవులు, బంగి ఓబులపతి, బండారు కదిరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన తాళ్లూరి సతీష్



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని వడ్డెర కాలనీకి చెందిన గోగుల వెంకటేష్ ఇటీవలే గుండెపోటుతో మరణించాడు. ఆయన కుటుంబాన్ని తెలుగుదేశం మండల నాయకుడు తాళ్లూరి సతీష్ గురువారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆ కుటుంబానికి తన వంతు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చురుకుగా పాల్గొని కార్యకర్త దూరమవ్వటం బాధాకరమని వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఏ అవసరం వచ్చిన ఆ కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల కిరణ్, గోగుల బొజ్జప్ప,,గోగుల శ్రీనివాసులు, బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యపై నిలదీస్తే జగనన్నకు ఆపాదిస్తూ తప్పుడు రాతలా..?



శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రెస్‌మీట్

- దళిత మహిళగా నియోజకవర్గ సమస్యలను ప్రశ్నించడం నేరమా రామోజీ..?
- జగనన్న మాటే నాకు శిరోధార్యం
- ఊపిరి ఉన్నంత వరకు జగనన్న బాటలోనే నడుస్తా..
- జగనన్న చెబితే పదవిలేకున్నా పార్టీ కోసం పనిచేస్తా..
- ఏపీలో ఎస్సీలకు జరిగిన మేలు దేశంలో మరే రాష్ట్రంలో జరగలేదు
- రాజకీయాల్లో చీడపురుగైన చంద్రబాబు దేశం వదిలిపోవాలి
- ఎమ్మెల్యే శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మీడియాతో మాట్లాడుతూ... ఇంకా ఏమన్నారంటేః

### నా మాటల్ని ఎల్లోమీడియా వక్రీకరించింది

మొన్న నేను ఫేస్‌బుక్ లైవ్‌లో నీటి కేటాయింపులపై మాట్లాడాను. మా దగ్గర స్థానిక అధికారులు సమస్యల పరిష్కారంపై సక్రమంగా స్పందించడం లేదనే ఆవేదనతో మాట్లాడాను. అయితే, నా ఆవేదనను ఎల్లోమీడియా పూర్తిగా వక్రీకరించి హైలెట్ చేసింది. నా మాటలు తప్ప వేరే వార్తలేమీ లేనట్టు ఒక రోజంతా పనిగట్టుకుని హైలెట్ చేసింది. గౌరవ ముఖ్యమంత్రి జగనన్నకు నేను వ్యతిరేకంగా మాట్లాడినట్లు చిత్రీకరించారు. ఎల్లోమీడియా ఈ విధంగా వ్యవహరించడాన్ని పూర్తిగా ఖండిస్తున్నాను. మరి, అదే వీడియోలో 'జగనన్న స్ఫూర్తితోనే మేము ముందుకెళ్తున్నాం..' అని చెప్పాను కదా..? ఆ మాటల్ని ఎల్లోమీడియా ఎందుకు హైలెట్ చేయలేదు. కొన్ని ఛానెళ్లు ఆ మాటల్ని కట్ చేసి మిగతా విషయాల్ని మాత్రమే ఎందుకు హైలెట్ చేశాయని ప్రశ్నిస్తున్నాను.

### అధికారుల తీరుపై ఆవేదనతో మాట్లాడా..

మా నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి సంబంధించి స్థానిక అధికారులతో నేను చాన్నాళ్ల నుంచి మాట్లాడుతూనే ఉన్నాను. కానీ, ఎలాంటి పరిష్కారం లభించనందున.. సీఎం గారికి చెబితేనే ఏ పనైనా అవుతోందని.. లేకుంటే, మా మాటల్ని ఎందుకు పట్టించుకోవడం లేదని అధికారులను ప్రశ్నించాను. ఆ మాటల్ని కాస్తా.. ఎల్లోమీడియా తమకు అనుకూలంగా నేనేదో సీఎం జగనన్నను తూలనాడినట్లు.. ఆయన్ను ప్రశ్నించినట్లుగా కథనాలు రాశారు. వారి ఛార్పీ ళ్లల్లో ప్రసారం కూడా చేశారు. అధికారులపై ఆవేదనతో మాట్లాడాను తప్ప ఎల్లోమీడియా ప్రచారంలో ఉన్న అంశాలేమీ నిజంకాదు. ఎల్లోమీడియా కథనాల్ని నేను పూర్తిగా ఖండిస్తున్నాను.

### తప్పుడు కథనాన్ని ఖండిస్తున్నాను

ఫేస్‌బుక్ లైవ్‌లో మాట్లాడి దాన్ని ఎవరు మార్చే వీలు ఉండదు కదా..? మరి, ఆ లైవ్‌లో నేనేం మాట్లాడానో.. ఎవరి గురించి ఏం మాట్లాడానో అందరికీ తెలుసు కదా..? అయితే, పత్రిక ఏదేదో ఊహించి అసత్య కథనాన్ని ప్రచురించింది. 'దళిత మహిళ ప్రశ్నించడమే నేరమా..?' అనే శీర్షికన కథనం ఇచ్చారు. ఒక రాజకీయ పార్టీ నేతగా మాట్లాడిన నేను.. ఎవరిని ప్రశ్నించానో.. ఏ అంశంపై నిలదీశాననేది కూడా స్పష్టంగా రాయాలి కదా..?.

.నేను ప్రశ్నించింది అధికారులనే కానీ.. జగనన్నను కాదని మరోమారు స్పష్టం చేస్తున్నాను. జిల్లాస్థాయిలో పరిష్కారం అవ్వాల్సిన సమస్యలపై అధికారులు స్పందించనప్పుడు..జగనన్న దగ్గరకు వెళ్తేనే పనులు అవుతున్నాయని అన్నాను. అందులో తప్పేంటి..? ఒక వారం రోజుల నీళ్ల కేటాయింపునకూ అధికారులు కుదరదనప్పుడు నాకు బాధ కలిగింది. నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎవరికి వారు తమ ప్రాంతాల్లోని సమస్యలు వేగవంతంగా పరిష్కారం కావాలనే తొందరలో అధికారులపైనా కొన్ని వత్తిళ్లు చేయడం సాధారణం. మరి, అలాంటి చిన్న చిన్న విషయాల్ని కూడా హైలెట్ చేసి మా రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసే ఎల్లో మీడియా పైత్యం ఎంతవరకు సబబు..?

### సొంతచెల్లెలుగా చూసుకున్న జగనన్న

రాజకీయాల్లోకి ప్రవేశించే సమయంలో నేనేదో భారీస్థాయిలో భవిష్యత్తును ఊహించి వచ్చిన మనిషిని కాదు. మేము జగనన్నను 2014 ఎన్నికల ముందు కలిసినప్పుడు.. ఆయనతో మాట్లాడిన రోజే మేమొక స్పష్టతకు వచ్చాం. ప్రజలకు సేవ చేసేందుకు క్షేత్రస్థాయిలో పనిచేస్తే ఖచ్చితంగా జగనన్నలాంటి నాయకుడితోనే కలిసి పనిచేయాలనుకున్నాము. రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమంలో వారి విజన్‌ను కలిసిన మొదటి రోజునే మేము అర్థం చేసుకున్నాం కాబట్టి.. వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో చేరడం జరిగింది. ఇప్పటి వరకు కూడా జగనన్న తన కుటుంబ సభ్యుల్లాగా.. సొంతచెల్లెలుగా నన్ను చూసుకున్నారు. వారు చెప్పిందే వేదవాక్కుగా పనిచేయడమే తప్ప.. ఏనాడూ వారిని ధిక్కరించే మనస్తత్వం నాదికాదు. ఈ విషయాన్ని మీడియా మొత్తానికి స్పష్టం చేస్తున్నాను.

### జగనన్న చెబితే పదవి లేకున్నా పార్టీ కోసం పనిచేస్తా

నా రాజకీయ భవితవ్యం జగనన్న చేతుల్లోనే ఉంది. ఆయన నన్ను మరలా అదే నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీచేయమన్నా చేస్తాను. లేదంటే, వేరొకరికి అక్కడ అవకాశమిస్తానన్నా .. నేను అసెంబ్లీ సీటు వదులుకుని పార్టీకి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాను. అలాంటి నేను వైఎస్ఆర్‌సీపీని వీడిపోతున్నట్లు.. జగనన్నను వ్యతిరేకిస్తున్నట్లు భిన్న కథనాలు ఎల్లోమీడియాలో రావడం నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. ఎస్సీలకు జగనన్న చేసిన మేలు రాష్ట్రంలోనే కాదు. దేశచరిత్రలోనే గుర్తుండిపోయేలా ఆయన మేలు చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పనిచేసే నాయకుడిగా జగనన్న పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా పదవులు, పనుల్లో 50 శాతం వాటా పొందుతూ రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధిలోకి రావడం అందరూ కళ్లకు కట్టినట్లు చూస్తోన్న నిజం. కనుకనే, ఈరోజు రాష్ట్రంలోని అన్ని వర్గాలూ జగనన్న పరిపాలన పట్ల చాలా సంతోషంగా ఉన్నారు. ఆయన చిత్రపటాలు ప్రతీ పేదింట పెట్టుకుని ఆశీర్వదిస్తున్నారు.

### సమస్యలపై దళిత మహిళ పోరాడకూడదా..?

చంద్రబాబును భుజాలపై మోస్తోన్న ఎల్లోమీడియా ఏం కోరుకుంటున్నాయి..? ఎమ్మెల్యేలు వారి నియోజక వర్గాల సమస్యల పరిష్కారం కోసం పనిచేయకూడదనుకుంటున్నాయా..? మా నియోజకవర్గం సమస్యలపై నేను దళిత మహిళగా పోరాడకూడదని మీర నుకుంటున్నారా..? అధికారుల్ని ప్రశ్నిస్తేనే.. మీరు నామీద లేనిపోని కబుర్లు అల్లి విషప్రచారం చేశారే..? జగనన్నకు అపాదిస్తే దళిత మహిళ నోటిని కట్టడి చేయవచ్చనుకున్నారా..? చంద్రబాబు, ఎల్లోమీడియా కట్ట గట్టుకుని వచ్చి వైఎస్ఆర్‌సీపీ నాయకులుపై, జగనన్న మీద ఎంత విషప్రచారం చేసినా.. మీరు ఆశించేది జరగనే జరగదు. పైగా, మీరెంత తొక్కాలనుకుంటే అంతకంతకు పైస్థాయిలో ఎదుగుతామని తెలుసుకోండి. ఇప్పటికైనా ఈనాడు దినపత్రిక తప్పుడు రాతలు రాయడం మానేయకపోతే దళిత మహిళల ఆగ్రహం ఎలా ఉంటుందో చవిచూస్తారని హెచ్చరిస్తున్నాను..

### నా జోలికొస్తే కోర్టుకీడుస్తాను..

చంద్రబాబుకు, ఇతర ఎల్లోమీడియాకు ఒక దళిత మహిళగా నేనొక హెచ్చరిక చేస్తున్నాను. నేను రైట్ పాత్‌లోనే నడుస్తున్నాను. ఊపిరున్నంత వరకు జగనన్న నాయకత్వంలోనే వైఎస్ఆర్‌సీపీలోనే పనిచేస్తాను. నేను రైట్‌గానే ఆలోచిస్తున్నాను. జగనన్నకు నన్ను దూరం చేయాలనే కుట్రబుద్ధితో ఎవడైనా నా జోలికొస్తే.. ఏ స్థాయి వ్యక్తినైనా కోర్టుకీడ్చి బుద్ధిచెబుతాను.

### చీడపురుగు చంద్రబాబు దేశం వదిలిపోవాలి

సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే నారా చంద్రబాబు నాయుడు సిగ్గుమాలిన, దిక్కుమాలిన రాజకీయానికి దిగజారిపోతున్నాడు. ఆయనకు తోడుగా ఈనాడు రామోజీరావు, ఏబీఎన్ రాధాకృష్ణ, టీవీ5లు పనిచేస్తూ.. వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యేలుపై, ఇతర పార్టీ నేతలపై, ప్రభుత్వంపై విషాన్ని కక్కుతున్నారు. సొంత మామకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబును నేనొక ప్రశ్న అడుగుతున్నాను. నీ ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య గొడవలుండవా..? అలాంటిది, మా పక్క నియోజకవర్గ ఎమ్మెల్యేలతో మాకు గొడవలుంటే.. ఎవరి నియోజకవర్గాల్ని వారు అభివృద్ధి చేసుకునే క్రమంలో చిన్నపాటి వివాదాలు పడితే.. మీకేంటి అంత బాధా..? అధికారుల్ని ప్రశ్నించినంతమాత్రానా.. దాన్ని జగనన్నకు అపాదించి నీ ఎల్లోమీడియాలో ప్రచారం చేస్తావా..? నీ కుట్ర బుర్రలో నుంచి వచ్చిన విషపు ఆలోచనేనని మేము గ్రహించాము. జగనన్న రాజకీయ వ్యూహానికి భయపడి నువ్వు ఆంధ్రలో కాకుండా తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఉంటున్నావు. అందుకే, నిన్ను శాశ్వతంగా ఇక్కడ లేకుండా దేశం వదిలిపోయేలా చేయాలని జగనన్నను నేను కోరుకుంటున్నాను. చంద్రబాబు, ఈనాడు, ఏబీఎన్, టీవీ5లాంటి చీడపురుగుల్ని ఏరిపారేయాల్సిన అవసరముందని ప్రజలకు కూడా నేను పిలుపునిస్తున్నాను.

# జగన్ మామయ్య... మా అమ్మ నాన్నల ఉద్యోగాలను రెగ్యులర్ చేయండి

### – 21 వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జగన్ మామయ్య... మా అమ్మానాన్నల ఉద్యోగాలను రెగ్యులర్ చేసి ఆదుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల పిల్లలు ప్లకార్డులు పట్టుకుని అనంతపురం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసనలో పాల్గొని ప్రభుత్వాన్ని కోరారు.జేఏసీ చైర్మన్ విజయ్ ఆధ్వర్యంలో 21వ రోజు సమ్మె కొనసాగింది. విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిరు ఉద్యోగులను ఉద్యోగుల కుటుంబాలను రోడ్డున పడవేసిందనీ, కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రేపటి నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు విజయవాడ కేంద్రంగా నిరసనలు దీక్షలు చేపడతారని, జిల్లాలో సమ్మె తాత్కాలికంగా విరమిస్తున్నట్లు విజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు జెఏసి నాయకులు మనోహర్,అంజన్ రాజు,విష్ణు, వన్నురు స్వామి, మూర్తి, అంబరీష్ ,బ్రమ్మ సునీత,సుగుణ, వినయ్, మల్లీశ్వరి అరుణ , తదితరులు పాల్గొన్నారు .

## చెవిలో పులు పెట్టుకొని అంగన్వాడి కార్యకర్తల నిరసన



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా అంగ న్వాడీల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె 29వ రోజు చేరుకుంది. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం అంగ న్వాడి కార్యకర్తలు చెవిలో పూలు పెట్టు కొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వం అంగనవాడి సమస్య లు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుం దని అన్నారు. అంగన్వాడీలో భయ పెట్టడానికి ఎస్మా చట్టాన్ని జీవో నెంబర్ 2 పేరుతో అంగన్వా డీల పైన ఎస్మా చట్టాన్ని ఆపాదిం చిరని, ప్రభుత్వం అంగన్వాడి సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. అంగన్వాడి సెంటర్ల కెళ్ళి గోడలకు నోటీసులు అందించిన చాలా దారుణం అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరిం చాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్య మాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ వర్కర్స్ యూనియన్ నాయ కులు మా బున్నీసా, చంద్రకళ ,లక్ష్మీదేవి ,సుజాత, సరోజ , సువర్ణ ,మాత, శారదా, సిఐటి నాయకులు జి ఎల్ నరసింహులు, జగన్మోహన్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె విరమణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :
గత కొద్ది రోజులుగా తమ డిమాండ్లతో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష తాత్కాలిక ఉద్యోగులు మంగళవారం సమ్మె విరమించారు. వారు సమగ్ర శిక్ష జిల్లా అదనపు పథక సమన్వయకర్త జె వరప్రసాదరావుకు సమ్మె విరమణ పత్రం సమర్పించారు. బుధవారం నుం చి జిల్లా వ్యాప్తంగా అందరూ విధుల్లో కొనసాగుతామని వారు ఏపీసికి తెలియజేశారు. తాత్కాలిక ఉద్యోగుల డిమాండ్లలో కొన్ని డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించిందని మరికొన్ని డిమాండ్లను భవిష్యత్తులో పరిశీలించి, పరిష్కరిస్తారని కనుక సమ్మె విరమించాలని రాష్ట్ర అధికారులు సమగ్ర శిక్ష ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారని ఏపీసీ పేర్కొన్నారు. విజ్ఞప్తి మేరకు జిల్లాలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ మళ్లీ విధుల్లోకి చేయడంపై ఏపీసి హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా జై భారత్ జాతీయ మహిళా గౌరవ అధ్యక్షురాలుగా కే నాగమణి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా జై భారత్ జాతీయ మహిళా గౌరవ అధ్యక్షురాలుగా కే నాగమణి ని నియమించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ మంగళవారం తెలిపారు. అనంతపురం జిల్లాలో సమావేశం ఏర్పాటు చేసి ఆర్టిఐ 2005 చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటుచేసి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా



నాగమణి మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి మహిళలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వాటికి అండగా నిలబడుతూ ఉన్నాను సమాచార హక్కు చట్టం గౌరవ అధ్యక్షురాలుగా ఎంపిక చేయడం మహిళలకు చేయూతనిస్తూ వాడికి మనం ధైర్యాన్ని కల్పించే వజ్రాయుధం నాకు ఇవ్వడం సంతోషంగా ఉంది అన్నారు. జాతీయస్థాయిలో పదవి తీసుకున్న నాగమణి అనంతపురం జై ఆంధ్ర జై భారత్ సమాచార హక్కు చట్టం కమిటీ సభ్యులు అభినందించారు

# అంగన్వాడీలపై ఎస్మా రద్దు చేయాలి

### – అంగన్వాడీల సమ్మెకు ప్రజా సంఘాలు మద్దతుగా జైలు బరో




పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : అంగన్వాడీల పై ప్రయోగించిన ఏస్మా చట్టాన్ని రద్దు చేయాలని వారి సమ్మెకు మద్దతుగా పలు ప్రజాసంఘాల నాయకులు చేపట్టిన జైలు భరో కార్యక్రమం విజయవంతమైంది. మంగళవారం ఆర్డిఓ కార్యాలయం నుంచి ర్యాలీగా గణేష్ సర్కిల్ గోకులం మీదుగా పట్టణ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. అక్కడ ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆందోళనకారులను పట్టణ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌లో ఉంచారు. అనంతరం వ్యక్తిగత పూచిపై విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇంతియాజ్ మాట్లాడుతూ అంగన్వాడీలు, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సమ్మెలోకి దిగారు అన్నారు. అయితే ప్రభుత్వం ఈ ఆందోళనలను నిరంకుశంగా నియంతృత్వంగా అణచివేయడానికి ప్రభుత్వం పూనుకుందన్నారు. అలసివేతలు నిర్బంధాలు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగమని హెచ్చరించారు. అంగన్వాడీ లక్ష మందికి పైగా పిల్లలు మహిళలు గర్భిణీలకు సేవలు అందిస్తున్నారు. వారి సేవలు పొందుతున్న లబ్ధిదారులు ఎస్టీ, ఎస్సీ, బలహీన వర్గాలు, కార్మిక పేద రైతు వ్యవసాయ కార్మికుల కుటుంబాలు లబ్ధి పొందుతున్న అన్నారు. ముఖ్యమంత్రి జగన్ తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు అదనంగా వేతనం పెంచుతామని గతంలో హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని నెరవేర్చలేని జగన్ సమ్మె చేస్తున్న వారిపైన నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారన్నారు. కనీస వేతనం ఇవ్వాలని గ్రాడ్యుటీ చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా దుర్మార్గంగా ఏస్మను ప్రయోగించిందన్నారు. అంగనవాడి వర్కర్లుగా పిలిచే వారు కార్మికుల కిందికే వస్తారని ఏస్మాను ఎలా ప్రయోగిస్తారు అని ప్రశ్నించారు. అంతకుముందే అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి ఐదవ తేదీ లోగా విధులలో చేరాలని లేకుంటే తొలగిస్తామని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. అంగన్వాడీలను నోటీసుల ద్వారా బెదిరించడం వల్ల ఎవరు భయపడలేదని మరింత ఉత్సాహంగా సమ్మెలో పాల్గొంటున్నారన్నారు. ప్రభుత్వం సంక్రాంతిలోగా వారి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాజకీయ పార్టీలన్నీ ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటాయని జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. మరోవైపు మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె 15వ రోజుకు చేరుకుందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలనే వారు అడుగుతున్నారు తప్ప గొంతెమ్మ కోరికలు ఏమి కోరలేదు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెద్దన్న, బడా సుబ్బిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. పెద్దన్న, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ దిల్షాద్ బి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, అంగన్వాడి యూనియన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రీదేవి, కోశాధికారి సిఎస్ శ్రీదేవి, ప్రాజెక్టు నాయకులు బాబమ్మ, జయమ్మ, లక్ష్మీదేవి, రమణమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులపై పోలీసుల తీరు సిగ్గుచేటు



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత 14 రోజుల నుండి నిరవధిక సమ్మె చేపడుతున్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమయపట్ల స్పందించకపోవడం బాధాకరమని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్మికుల చేపట్టిన సమ్మె 15వ రోజు సందర్భంగా రాయదుర్గం పట్టణంలో కార్మికులు పంగనామాలు పెట్టుకుని, వేపాకు చుట్టుకుని తమ న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ నిన్నటి రోజున రాష్ట్ర వ్యాప్తంగా జరిగినటువంటి కలెక్టరేట్ల ముందు ధర్నా కార్యక్రమాలలో పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరమని అన్నారు. పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులపై అదేవిధంగా మహిళ కార్మికులను కూడా చూడకుండా పురుష పోలీసులు వారిని రోడ్లపై ఈడ్చుకుంటూ తీసుకెళ్లడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కార్మికులు మనుషుల్లాగా కనబడడం లేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులను రాడికల్స్ తో పోల్చిన పురపాలక శాఖ మంత్రి ఆదిమలపు సురేష్ గారి మాటలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తక్షణమే ఆయన ఆ మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేమేమి రాష్ట్ర ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోరికలు కోరడం లేదని సాక్షాత్తు ముఖ్యమంత్రి గారు పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోరాడుతుంటే ప్రభుత్వ మాత్రం మా సమస్యలను పరిష్కరించకుండా పోలీసులను అడ్డుపెట్టుకొని మా పోరాటాన్ని అణిచివేయాలని చూడడం సిగ్గుచేయడానికి మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి మున్సిపల్ కార్మికుల సమస్యలను సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఆన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు రాము, తిప్పేస్వామి, మల్లేష్, వెంకటేశులు, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిప్పేరుద్ర, మైలారప్ప, ఓబన్న, నరసింహులు, శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్స్ నిరాహార దీక్ష

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మహమ్మదాబాద్ క్రాస్ లో అంగన్వాడి వర్కర్స్, సిఐటియు నాయ కులు అంగన వాడి సమస్యలు పరి ష్కారం చేయాలని చేతులెత్తి దండం పెడుతూ నిరసన తెలిపారు. సందర్భంగా సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. అంగన్వాడి సమ్మెలో భాగంగా గత 29వ రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి 29వ .ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద నిర్వహించడం జరిగిం ది. ఈ ప్రభుత్వానికి అక్క చెల్లెమ్మల పేరు తోనే మోసం చేస్తు న్నారు. అన్ని చేసిన ట్లుగా మాట్లాడు తున్నారు. 2 జీవో . బెదిరింపులకు పాల్ప డుతున్నారని, ఉడుత కుప్పగంతులకు, తాటాకు శబ్దాలకు. అంగ న్వాడిలో భయపడే ప్రసక్తే లేదు.. బెదిరింపులకు భయ పడమాన్నారు. ప్రసక్తే లేదని. సిఐటియు నాయకురాళ్లు. ప్రభుత్ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీరాము లు, అంగన్వాడి కార్మి కుల రంగమ్మ, మణి మాల, ఆశీర్వాద మ్మ, కిష్టమ్మ, కమలమ్మ, వరలక్ష్మి,అరుణమ్మ, అనసూయ,సుకన్య,అంగన్వాడి కార్యక ర్తలు సిఐటియు నాయకులు తదిత రులు పాల్గొన్నారు.



## సూర్య క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన ఎస్సై

బత్తులపల్లి మేజర్ న్యూస్: నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ,డైరీ ను మంగళవారం బత్తలపల్లి ఎస్సై పి శ్రీనివాసులు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ దిన దిన అభివృద్ధి చెందుతున్న నేటి దినపత్రిక సూర్య మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# సీఐపై చర్యలు తీసుకోండి..

**– భూ వివాదానికి సంబంధించి అక్రమ కేసులు బనాయించారు..**

**– ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధిత రైతులు**

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : చిలమత్తూరు సీఐ వేణుగోపాల్ ఎస్సై గంగాధర్ కోర్టు వివాదంలో ఉన్న భూమికి సంబంధించి మాపై అక్రమ కేసులు బనాయించి మానసిక క్షోభకు గురి చేస్తున్నారని పుట్టపర్తి లోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మాధవ్ రెడ్డిని కలిసి రైతులు గోడు వెళ్ళబోసుకు న్నారు. చిలమత్తూరు మండలం డి.గొల్లపల్లి సర్వేనెంబర్ 30, 34-2,34-7 30 ఎకరాల భూమికి సంబంధించి అంజినప్ప, మధుసూదన్ ,గంగప్పకు శ్రీరాములు,సత్యనారాయణ, చంద్ర శేఖర్ రెడ్డికి భూ వివాదం నెలకొంది. 2020లో ఇరు వర్గాల వారు హిందూపురం సివిల్ జడ్జి కోర్ట్ మరియు జిల్లా కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం వివాదం కోర్టులో ఉన్నా సిఐ వేణుగోపాల్ ఎస్సై గంగాధర శ్రీరాములు చంద్రశేఖర్ రెడ్డి వర్గానికి వత్తాసు పలికి మాపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారని ఎస్పీ ముందు వాపోయారు. మాకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని ఎస్పీని వేడుకున్నారు.

### సిఐ జోక్యం చేసుకోవడం తగదు..

– రైతు మధుసూదన్, డి. గొల్లపల్లి.



భూమికి సంబంధించి వివాదం కోర్టు పరిధిలో ఉన్నప్పుడు సిఐ వేణుగోపాల్ ఒక వర్గానికి కొమ్ము కాసి భూమికి కంచె వేయించడం తగదు. కోర్టులో వివాదం పరిష్కారమయ్యే వరకు భూమి చుట్టూ వేసిన కంచెను తీసేయాలి. మూడు నెలలుగా కోర్టుకు సెలవు లు ఉంటే డిసెంబర్ 14న కోర్టు ఆర్డర్ కాపీ ఎలా ఇస్తుందో పోలీస్ అధికారులే చెప్పాలి.

### కోర్టు ఉత్తర్వుల మేరకే నడుచుకున్నాం...

**– గంగాధర, ఎస్సై, చిలమత్తూరు**



డి .గొల్లపల్లిలో భూ వివాదానికి సంబంధించి కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే మేము అక్కడికి వెల్లాం. ఒక వర్గానికి కొమ్ము కాయాల్సిన అవసరం లేదు. నిబంధనలకు అనుగుణంగానే మేము వ్యవహరించాల్సి వచ్చింది.

## అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం

# జగన్ రెడ్డి అరాచక పాలనకు పరాకాష్ఠ

**తక్షణమే జీవో 2 వెనక్కు తీసుకోవాలి – మాజీ ఎమ్మెల్యే బికే పార్థసారథి**

పెనుకొండ, మేజర్ న్యూస్ : అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్ రెడ్డి అరాచక పాలనకు పరాకాష్ఠ అని, తక్షణమే జీవో 2 వెనక్కు తీసుకోవాలని మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బికే పార్థసారథి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29రోజుల సమ్మె తర్వాత అత్యవసర సేవలని గుర్తించారా, సమ్మె నోటీసు ఇచ్చినపుడు ఎందుకు పట్టించుకోలేదు అత్యవసర సేవలు అందించే వారికి కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వానికి తెలీదా అని ప్రశ్నించారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేస్తున్నారా, ఇప్పుడు ఎస్మా అంటూ మరో నాటకానికి తెర తీసారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలన్నారు. అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు, పెత్తందారీ పోకడలకు నిదర్శనమని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం నియంతృత్వ పోకడలకు నిదర్శనమని గత 29 రోజులుగా ఆంగన్వాడీలు సమ్మె చేస్తుంటే జగన్ రెడ్డి ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరించడం సరికాదని అన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. వారి సమస్యలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేశారు. నాడు ప్రతిపక్ష నేతగా రాజకీయ లబ్ధి కోసం అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కన్నా అదనంగా వెయ్యి రూపాయలు ఇస్తానన్న జగన్ మోహన్ రెడ్డి నేడు మాట తప్పి మడమ తిప్పడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపట్టిన అంగన్వాడి మహిళల కోసం ఒక గంట సమయం కేటాయించే తీరిక కూడా ముఖ్యమంత్రి లేకపోవడం శోచనీయమని అన్నారు. వైసీపీ పాలనలో అంగన్వాడి మహిళలు మాత్రమే కాదు, సర్వ శిక్ష అభియాన్, పారిశుధ్య కార్మికులు,ఇలా ఏ ఒక్క రంగంలో సంతోషంగా లేరని చివరికి ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు సక్రమంగా జీతాలు అందించలేని దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీల కన్నా తక్కువ వేతనంతో పని చేస్తూ, ఉద్యోగ భద్రతకు దూరమైన కార్మికులు ఒక్క అంగన్వాడి మహిళలు మాత్రమేనని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వ



హయాంలో అంగన్వాడి మహిళలకు రూ.10,500 ల వేతనం అందించడం జరిగిందని గుర్తు చేశారు. జీవోలతో అంగన్వాడీల న్యాయ పోరాటాన్ని అడ్డుకోలేరని తక్షణమే జీవో నెంబర్ 2ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల పోరాటానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతోందని,అంతిమ విజయం అంగన్వాడీ లదేనని ఒక్కో అంగన్వాడీ కార్యకర్త అపర కాళిగా మారి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం ఖాయమని అన్నారు.

# ఉషశ్రీ చరణ్ ఆటలు.. మా పెనుకొండలో సాగవు

**– తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**

పెనుకొండ, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే పెనుకొండలో మంత్రి ఉషశ్రీ చరణ్ వ్యాఖ్యలు వివాదాస్పదకంగా ఉన్నాయని మండిపడ్డారు. వైసిపి నాయకులు దాచుకోవడం కోసం ఏ నియోజకవర్గానికి అయినా వెళ్తారు, మంత్రి ఉషశ్రీ చరణ్ అభివృద్ధి చేసి ఉంటే కళ్యాణదుర్గం నుండి పోటీచేయవచ్చుగా, కళ్యాణదుర్గంలో ఏ వైసీపీ కార్యకర్తలను అడిగిన ఉషశ్రీ చరణ్ యొక్క అవినీతిని కథలుగా చెబుతారని, అక్కడ డిపాజిట్లు కూడా రావని తెలిసే ఇక్కడకు పెనుకొండకు వచ్చి స్థానికుల మధ్య చిచ్చు పెట్టాలని చేస్తున్న వివాదాస్పల వ్యాఖ్యలు వైసీపీ కార్యకర్తలు, ప్రజలు కూడా ఒకసారి పునరాలోచించుకోవాలని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే శంకర నారాయణ మీ వైసిపి నాయకులను, కార్యకర్తలను ఏ విధంగా ఇబ్బంది పెట్టారో ఒక సారి తెలుసుకో ఉషశ్రీ చరణ్ అన్నారు. స్వాగతం రోజే మీ శాఖకు సంబంధించిన అంగనవాడి టీచర్ల నుండి నిరసన తగిలితే కనీసం వాళ్ళ నుండి వినతి పత్రం కూడా తీసుకోకుండా పోలీస్ ల తో దౌర్జన్యం తో పక్కకి తొపించావు. కళ్యాణదుర్గంలో తన మాట వినకపోతే సొంత కార్యకర్తల మీద నాయకులు మీద ఎస్సీ ఎస్టీ కేసులు అదేవిధంగా జింక మాంసం/ అక్రమ మద్యం కేసులు పెట్టడం, కూడా వెనకాడలేదని కళ్యాణదుర్గం లో డిపాజిట్లు కూడా రావని తెలిసే పెనుకొండ మకాం మార్చారని ఇక్కడ కూడా వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపించడానికి పెనుకొండ నియోజకవర్గ ప్రజలు



సిద్ధంగా ఉన్నారని, మా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరి జోలికి పోరు, మా కార్యకర్తలు నాయకులు మీదికి వస్తే ఉపేక్షించేది లేదని, ఉష శ్రీ చరణ్ కళ్యాణదుర్గం లో ఆటలు మా పెనుకొండ లో ఇక సాగవు అంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి సవితమ్మ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకట రమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డివి ఆంజనేయులు, రొద్దం మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజనేయులు, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, కురుబ వాండ్ల పల్లి మాజీ సర్పంచ్ సోము, మాజీ వైస్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, త్రివేంద్ర నాయుడు బాబుల్ రెడ్డి ఐ టీడీపీ రాష్ట్ర అధికారు ప్రతినిది మంజూనాథ్, వాసుదేవరెడ్డి, సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# పొర్లు దండాలు చేస్తూ అంగన్వాడీ కార్యకర్తల నిరసన





ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : గత కొన్ని రోజులుగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంగన్వాడి సమస్యల పరిష్కారానికై అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో వివిధ నిరసన కార్యక్రమాలను చేపడుతూ సమ్మెను తీవ్రంగా ఉధృతం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలు పొర్లు దండాలు చేస్తూ తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు. అనంతరం అంగన్వాడి సంఘం నాయకురాలు చంద్రకళ, మాంచాలని దేవి, మాట్లాడుతూ మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా పోరాటాలు ఆపమని, ప్రభుత్వం మా సమ్మెను అణిచివేసేందుకు చేసే కుట్రలకు తాము భయపడమని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. న్యాయబద్ధమైన కోర్కెలను హక్కుగా అడగడంలో తప్పు లేదని, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేక పోతున్నారని ప్రభుత్వం కక్ష ధోరణి మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

మూడు నామాలు పెట్టుకొని నిరసన తెలియజేసిన మునిసిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులు : గత 15 రోజులుగా మునిసిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులు 15 రోజులుగా సమ్మె చేస్తున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేకపోవడం, తూతూ మంత్రంగా చర్చలకు పిలవడం విఫలం కావడంతో కార్మికులు తమ సమ్మెను తీవ్రతరం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం కార్మికులు అందరూ కూడా నామాలు పెట్టుకొని జగన్ ఇచ్చిన హామీలన్నీ గోవిందా గోవిందా అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు ప్రధాన కార్యదర్శి అయ్యో ఖాన్, సే, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మేకల బాబు, చెన్నకేశవులు, దుర్గమ్మ, నర్సక్క, ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు అద్రస్ సురేష్, నాగరాజ్, పరమేష్, యోగేష్ తదితరులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినా కూడా మా సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదో అర్థం కాలేదని, ప్రభుత్వం కార్మికులపై కక్షోరాన్ని ను మానుకోకపోతే మా సమ్మెను మరింత ఉధృతం చేసి, మా హక్కుల సమస్యలను కాపాడుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులతో పాటు సిఐటియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛ భరత్ కార్మికులు బిక్షాటన

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం లోస్వచ్ఛ భారత్ కార్మి కులకు పంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో. మంగళవారం బిక్షాటన చేసి జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, డ్రెస్సులు యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ కార్మికులకు 13 నెలలు జీతాలు పెండింగ్లో ఉన్నపట్టించుకోలేదన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పోరాటాల శ్రీరాములు మాట్లా డుతూ జీతాలు ఇవ్వండి మహాప్రభో అంటూ అనేక పర్యాయాలు అధికారుల ముందు గోడు వెళ్ళబోసుకున్న కార్మికులకు జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుస రైంది కాదని వారు మండిపడ్డారు. తక్షణమే పెండింగ్ జీతాలను చెల్లించాలని ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో అంజినప్ప, రామప్ప, నిర్మల, నరసింహులు, లక్ష్మీనారాయణ, భాగ్యమ్మ, సాలమ్మ, నరేష్, కార్మికులు పాల్గొన్నారు.



## 11న మండలంలో వైసిపి ఇన్చార్జ్ పర్యటన

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో మంగళవారం వైకాపా నాయకులు పాత్రికేయ సమావేశం నిర్వ హించారు. వైసిపి నాయకులు మాట్లాడు తూ కదిరి నియోజ కవర్గ వైసిపీ ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్ గురువారం మండల కేంద్రంలో పర్యటించ నున్నారన్నారు. ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యక ర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరారు. సమావేశంలో బీసీడై రెక్టర్ దశరథ నాయుడు, జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి, సర్పంచులు సమి వుల్లా, హైటెక్ రమణ, యూసుఫ్, లక్ష్మీపతి యాదవ్, శ్రీధర్ రెడ్డి. , కల్లిపల్లి శ్రీనివాసులు, రమణా రెడ్డి , శేఖర్ రెడ్డి, ఆది, నవాజ్, బావాఖాన్, బాబు, జి లాన్, రా మాంజినే యులు, పోలీస్ చిన్నరెడ్డి ,వినోద్ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

రొళ్ల,మేజర్ న్యూస్ :రొళ్ల వడ్రహట్టి గ్రామానికి చెందిన టైలర్ హనుమంతరాయ మల్లీనడుగు గేటు దగ్గర రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మృతుడు రొల్ల కరెంట్ ఆఫీస్ ముందు భాగంలో టైలరింగ్ చేస్తూ జీవన ఉపాధి పొందుతున్నాడు. మండలపల్లి వడ్రహట్టి లో పెళ్లి చేసుకున్నాడు. మండలపల్లి వడ్రహట్టీకి సాయంత్రం ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో హనుమంతరాయప్పకు తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు



## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని హరిహర దేవాలయం నుండి దాదాపు 25 మంది సామూహికంగా శబరిమల యాత్ర మంగళవారం బయలుదేరి వెళ్ళింది. ఈ దీక్ష కాలంలో 50 రోజులు అనేకమంది అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం లో అయ్యప్ప స్వాములకు కి సేవ చేసుకుని వెళ్లడం మా అదృష్టంగా భావిస్తున్నామని, అయ్యప్ప స్వామి దర్శనభాగ్యం కోసం శబరిమల యాత్ర చేస్తున్నట్లు తెలిపారు.



## కాంగ్రెస్ గూటికి కాపు రామ చంద్రారెడ్డి?

**- సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరానుకలిసిన కాపు రామచంద్రారెడ్డి దంపతులు**

**- కీలక నేతను కలయిక వెనుక మతలబు ఏంటి ?**

**- పార్టీ పిరాయించి వైకాపా కు చెంప దెబ్బ కొట్టనున్నారా..**

మడకశిర మేజర్ న్యూస్ : వైకాపాకి రాయదుర్గం లో పునాదులు వేసి అధికా రంలోకి రావడానికి క్షేత్ర స్థాయి నుండి ఇటుకలు పేర్చి ఇళ్ళు కట్టిన చందంగా కీలక పాత్ర పోషించి హితోది కంగా పార్టీ అభ్యున్నతిని కాంక్షించి కాపు రామచంద్రా రెడ్డికి ఆ పార్టీ అధిష్టానం తన భవిష్యత్తు్క సమాధి కట్టడంతో మది కాక వికలం కావడంతో మన స్థాపం చెందిన నేత పాలక పక్ష పార్టీ కి గుడ్ బాయ్ చెప్పేసారు . రాజకీయ సమీకరణలో , తన వ్యక్తి గత సర్వే ఆధారంగా పాలక వైకాపా సర్కారు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వివిధ కారణాలు చూపుతూ సిటింగ్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని నిరాకరించిన నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించిన విషయం విధితమే. ఇదిలా ఉండగా అనూహ్యంగా కాపు దంపతులు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసభ్యులునీలకంఠాపురం దాక్టరు రఘువీరారెడ్డిని మంగళవారం సాయంత్రం కుటుంబ సమేతంగా నీలకంఠాపురంకు రావడం వె కలవడం చర్చానీయంశంగా మారింది. మారుతున్న రాజకీయ సమీకరణలు , రాజకీయంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపత్యంలో కాపు రామచంద్రారెడ్డి రాజకీమ పరిణితి పొందిన రాజకీయ దూరందదురిగా ఖ్యాతి గడించిన రఘువీరాను కలవడం వెనుక జగన్ కు తన సత్తా చాటి తన పరపతి , భవిషత్ రాజకీయ ప్రణాళిక సిద్ధం చేసుకోవడం కోసం రఘువీరాను కలిసి నట్లు తెలుస్తోంది . ఇందులో భాగంగానే త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలియ వచ్చింది. కాగా దాదాపు గంటసేపు రఘువీరారెడ్డి తో కాపు రామచంద్రారెడ్డి దంపతులు తమ రాజకీయ భవిషత్ పరిస్థితులపై చర్చించినట్లువిశ్వాసనీయంగా తెలియ వచ్చింది. ఏది ఏమైనా రఘువీరారెడ్డిని కాపు కలయికతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారన్న భావన కు మరింత బలం చేకూరినట్లు స్పష్టత వచ్చేసింది. ఈనేపథ్యంలో నే విజయవాడలో కాంగ్రెస్ పార్టీ త్వరలో పెద్ద ఎత్తున బహిరంగ సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో అక్కడ జరిగే సమావేశంలో పార్టీ అధ్యక్తులురాలు షర్మిల సమక్షంలో చేరనున్నరా లేదా ఇతర కేంద్ర పార్టీ నేతలు సోనియా , రాహుల్ , ప్రియాంక సమక్షంలో చేరనున్నారా అన్నది వారిద్దరి మధ్య జరిగిన చర్చ అంశంలో చర్చించుకున్నట్లు తెలియ వచ్చింది. ఇదిలా ఉండగా పలు పార్టీలలో టికెట్లు రాని ఆశావాహులు కూడా షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి పలువురు సిద్ధమవుతున్నట్లు కూడా తెలియ వచ్చింది. మరోవైపు రాజకీయ దురదరుడైన నీలకంఠాపురం రఘువీరారెడ్డి సైతం పాత కాంగ్రెస్ నేతలను యువతను సైతం పార్టీ లోనికి తీసుకొని రావడానికి చర్చలు చేపట్టినట్లు తెలియ వచ్చింది.



## తహశీల్దార్ కార్యాలయం ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** దశాబ్దాలుగా ప్రభు త్వం క్రితం అందించిన వ్యవసాయ భూమి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ భూమిని ఇత రుల పేరిట నమోదు చేశారంటూ.. తమకు న్యాయం చేయాలని ఓ మహిళా రైతు మంగ ళవారం స్థానిక తాసిల్దార్ కార్యా లయం ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చుట్టు ప్రక్కల వారు సకా లంలో స్పందించి ఆమె ను రక్షించిన సంఘటన కలకలం సృష్టించింది. బాధితులు ఆదిలక్ష్మి, నారాయణస్వామి విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగుబ్బ మండలం కొడవం డ్ల పల్లి గ్రామానికి చెందిన చంద్రాయుడు కు ఐదు ఎకరాల డి.పట్టా భూమి ఉంది. దశాబ్దా లుగా ఆ భూమిలో సాగు చేసుకుం టూ జీవనం సాగిస్తు న్నా మని, కొద్ది సంవ త్స రాల క్రితం జీవనోపాధి నిమిత్తం దూరప్రాంతా లకు వలస వెళ్లా మన్నారు. ఆ భూమిని అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పేరిట రికార్డులలో నమోదు చేయడం జరిగిం దన్నారు. ఆ విష యాన్ని గుర్తించి సంబంధిత అధికా రులకు ఫిర్యాదు చేయ గా తొలగించడం జరి గిందని చెప్పారని, గ తంలో రెండుసార్లు తమ భూమిని ఆ వ్యక్తి పేరుపై నమోదు చేయ గా అధికారులకు ఫిర్యా దు చేయడంతో తొలగించారని, మరల సోమవారం మూడ వ సారి తమ భూమిని అదే వ్యక్తి పేరిట నమోదు చేశారని వారు వాపోయారు. మొదటిసారి ఫిర్యాదు చేయగా తొలగించడం జరిగిందని, రెండవ సారి కరోనా సమ యంలో అప్పటి తహసిల్దార్, రెవెన్యూ అధికారి వారితో కుమ్మ క్కై తమ భూమిని అదే వ్యక్తి పేరుట నమోదు చేయగా ఆర్డీవో దృష్టికి ఈ విషయాన్ని తేవడం తో వారు దర్యాప్తు చేసి వారి పేరు తొలగిం చడం జరిగిందన్నారు. మళ్లి ఇప్పుడు మూడ వసారి అదే వ్యక్తి తన పేరు నమో దు చేసు కున్నట్లు తమ కు సమాచారం అంద డంతో స్థానిక తహసి ల్దార్ కార్యాల యాన్ని సందర్శించామని, అధికారులు సక్రమంగా స్పందించ కపోవడంతో తన భార్య ఆందోళ నతో వంటిపై పెట్రోల్ పోసుకుందని



ఆయన తెలిపారు. తాము ఫిర్యాదు చేసిన సమ యంలో తొలగించడం కొద్ది కాలానికి తిరిగి నమోదు చేస్తున్నా రన్నారు. భూమికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్న వాటిని చూపా లంటూ అధికారులు కోరుతున్నారని ఎటు వంటి ఆధారం లేని వ్యక్తి పేరును పదేపదే రికార్డులలో నమోదు చేస్తున్నారంటూ ఆవేద న వ్యక్తం చేశారు. గతంలో తన తండ్రి ఆర్థిక పరిస్థితి సక్ర మంగా లేకపోవడంతో వారికి భూమిని విక్ర యించడం జరిగిందని, అనివార్య కారణాల వలన వారు తిరస్క రించడంతో వారి సొమ్మువారికి అందజే శామన్నారు. ప్రస్తుతం ఆ భూమి తమకు చెందిన అంటూ వారు వాదిస్తున్నారు. సంబంధిత భూమి ఎవరికి చెందినదో అధికారులు క్షేత్రస్థా యిలో పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై తాసిల్దార్ నాగేంద్ర ను వివరణ కోరగా.. కొడవండ్లపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 626-2 లోని ఐదు ఎకరాల భూమి పై వెంగముని అనే వ్యక్తి ఆన్లైన్లో భూమి మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసుకు న్నారని, ఈ విషయం మా దృష్టికి రాలేదని బాధితుల ఫిర్యాదు మేరకు ఈ విషయమై సమగ్ర నివేదిక అందిం చాలని అధికారులకు ఆదేశించామన్నారు. భూమి యజమానిని గుర్తించి వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

## రాప్తాడుకు నీరు తెచ్చింది.. పరిటాల సునీతనే

**- ఇది వైఎస్ఆర్ నాయకులు కూడా కాదనలేని సత్యం**

**- అందుకే ఆ పార్టీ నాయకులు కూడా చేతులెత్తి మొక్కుతున్నారు**

**- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత**

**- వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 25కుటుంబాల కీలక నాయకులు**



రాప్తాడు, మేజర్ న్యూస్ : నియోజకవర్గానికి సాగునీరు తెచ్చింది, ఈ ప్రాంతాన్ని సస్యశ్యా మలం చేసింది.. తెలుగుదేశం పార్టీనేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి వెళ్లినా.. పరిటాల సునీత నీల్లు తెచ్చిందన్న విషయం వైసీపీ నాయకులు కూడా చెబుతారన్నారు. రాప్తాడు మండలం బండమీదపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్తూ మినీ మ్యానిఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా మహిళల కోసం రూపొందించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి నెల 15వందల ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా అందరికీ అమ్మకు వందనం వంటి పథకాల గురించి వివరించారు. అలాగే రైతులకు ఏటా 20వేల రూపాయల వరకు పెట్టుబడి సాయం అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజక వర్గానికి టీడీపీ హయాంలో ఎంత మేలు జరిగిందన్నది ప్రతి గ్రామంలో కనిపిస్తుం దన్నారు. ఒక్క బండమీదపల్లి పంచాయ తీలోనే ప్రత్యేక జీఓ ద్వారా 8కోట్లు వెచ్చించి కనగానపల్లి మండలం కోనాపురం సమీపంలోని హంద్రీ నీవా ప్రధాన కాలువ నుంచి బండమీదపల్లి చెరువుకి సాగునీరు ఇచ్చినట్టు చెప్పారు. ఒక కోటి 10లక్షలతో నూతన హాస్టల్ భవనం నిర్మాణం, కోటి రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం, మరూరు నుంచి బండమీదపల్లి మీదుగా గొందిరెడ్డిపల్లికి తారు రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. అలాగే 50లక్షలతో ప్రైమ రీ, జిల్లా పరిషత్ పాఠశాలలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, 12లక్షలతో రెండు అంగన్వాడీ భవనాల నిర్మాణం, 6వందల టాయిలెట్స్ నిర్మాణం, గ్రామంలో ప్రతి ఇంటికీ త్రాగునీటి కొళాయి మంజూరు, వీధిలైట్లు ఏర్పాటు, బండమీ దపల్లి, లాల సాహెబ్ పల్లి చెరువుల మరమ్మతులు, స్మశానం ప్రహరీ గోడ నిర్మాణం, గ్రామంలో మెయిన్ రోడ్డు ఇలా చెబుతూ పోతే చాలా ఉన్నాయన్నారు. ఇది ఒక్క బండమీదపల్లిలో జరిగిన అభివృద్ధి మాత్రమేనన్నారు. అదే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గ్రామానికి సీసీ రోడ్ వేయమంటే...ఈ ఐదేళ్లలో కంకర, మట్టి తోలించి.. పనులు చేయలేదన్నారు. ఆయన కు పరిటాల సునీతను విమర్శించడం తప్ప.. వేరే పని ఉండదన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సునీత అన్నారు...

### బండమీదపల్లి పంచాయతీలో వైసీపీకి షాక్

బండమీదపల్లి పంచాయతీలో వైసీపీ నుంచి 25కుటుంబాల కీలక నాయకులు తెలుగు దేశం పార్టీలో చేరారు. బండమీద పల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. యర్రగుంట పక్కీరా రెడ్డి, వార్డు మెంబర్ ఎర్రగుంట వరలక్ష్మమ్మ, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జామకాయల పక్కీరప్ప, ముట్టాల సల్లప్ప, ఆకుల పెద్ద లింగరాజు, అంకె గంగాధర్, జామకాయల జిట్టా కృష్ణప్ప, గజ్జల గోపాల్, లక్ష్మీనా రాయణ, అలాగే వరిమడుగు గ్రామానికి చెందిన గోసల చంద్రశేఖర్, వడ్డే ఆదినారా యణ, సాకే సురేష్, సాకే లక్ష్మణరావు, సాకే అశోక్ కుమార్, వంకల నారాయణస్వామి, గుజ్జల కదిరప్ప, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, చందు, అంకె కదిరప్ప, గుజ్జల సల్లన్న, సాకే కోనయ్య, చవ్వల మారుతి, చవ్వల హరి, చవ్వల శేఖర్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పరిటాల సునీత వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని..అందుకే తాము టీడీపీలో చేరినట్టు చెప్పారు. పరిటాల సునీత ఆధ్వర్యంలోనే రాప్తాడు అభివృద్ధి సాధ్యమని సునీత అన్నారు. రాప్తాడులో వైసీపీ ఓటమి ఎప్పుడో ఖరారైందని ఎంతో మంది వైసీపీ నాయకులే ఈవిషయాన్ని చెబుతున్నారన్నారు. టీడీపీలోకి ఇంకా వలసలు కొనసాగే అవకాశం ఉందన్నారు. పార్టీలోకి ఎవరైనా రావచ్చుని.. వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు...